తొలిరోజు 427 మంది గైర్హాజరు

- 11,040 మంది హాజరు
- 33 కేంద్రాలలో కొనసాగిన పరీక్ష
- ప్రశాంతంగా ప్రారంభమైన ఇంటర్ పరీక్షలు

పరీక్షా కేంద్రంలో తనిఖీ చేస్తున్న జిల్లా ఇంటర్మీడియట్ అధికారి శ్రీధర్

మహబూబ్‌నగర్ బ్యూరో, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త: మహబూబ్‌నగర్ జిల్లా వ్యాప్తంగా ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమైనట్లు జిల్లా ఇంటర్మీడియట్ అధికారి డా.శ్రీధర్ తెలియజేశారు. మహబూబ్‌నగర్ జిల్లాలో తొలిరోజు తెలుగు, హిందీ, సంస్కృతం, ఉర్దూ, అరబిక్ ద్వితీయ భాష పరీక్ష నిర్వహించబడింది. 33 పరీక్ష కేంద్రాలలో మొదటి సంవత్సరం మొత్తం11,467 మంది విద్యార్థులకు గాను 11,040 మంది హాజరయ్యారు. 427 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. హాజరైన వారిలో మొత్తం ప్రథమ సంవత్సరం 9,080 జనరల్, 1960 ఒకేషనల్ విద్యార్థులున్నారు. తొలిరోజు డీఈసీ బృందం పలు ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలల కేంద్రాలను సందర్శించి రికార్డులను తనిఖీ చేశారు. కేంద్రాల్లో ఎటువంటి లోటుపాట్లు లేకుండా సూచనలు చేశారు. ఇంటర్ బోర్డు నియమ నిబంధనల మేరకు పరీక్షలు ఉదయం 9 గం.ల నుండి మధ్యాహ్నం 12 గం.ల వరకు నిర్వహించారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రతి పరీక్ష కేంద్రం వద్ద గట్టి పోలీస్‌బందోబస్తు కోసంఏర్పాటు చేశారు. పరీక్ష సమయానికి విద్యార్థినీ, విద్యార్థులు 8.30 గం.లకు పరీక్ష కేంద్రాలకు చేరుకునేలా తగు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేస్తూ సమీపంలోని జిరాక్స్ కేంద్రాలను మూసి ఉంచేలా చర్యలు చేపట్టారు. ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణ కోసం చీఫ్ సూపరింటెండెంట్లు, అడిషనల్ సీఎస్, డిపార్టుమెంటల్ అధికారులు, కస్టోడియన్లు, ఫ్లయింగ్ స్క్వాడ్,సిట్టింగ్ స్క్వాడ్ బృందాలు, డీఈసీ సభ్యులు ఉమామహేశ్వర్, రవిందర్ తదితర అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

అమల్లోకి ఎన్నికల కోడ్

- సభలు, సమావేశాలకు అనుమతి పొందాలి
- మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ జి. రవినాయక్
- వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమావేశం

మాట్లాడుతున్న కలెక్టర్ జి. రవినాయక్

మహబూబ్‌నగర్ బ్యూరో,ఫిబ్రవరి 28 ప్రభాతవార్త: మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల నియోజకవర్గ శాసనమండలి స్థానానికి ఉప ఎన్నిక మార్చి 28న నిర్వహణకు కేంద్ర ఎన్నికల సంఘం (ఈసిఐ) సోమవారం షెడ్యూల్ విడుదల చేసినందున తక్షణం ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోకి వచ్చిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జి. రవినాయక్ తెలిపారు. బుధవారం మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల నియోజకవర్గ ఉప ఎన్నికకు సంబంధించి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాజకీయ పార్టీలు మోడల్ కోడ్ పాటించాలని కోరారు. ఉప ఎన్నిక షెడ్యూల్ నామినేషన్ ఫారం గురించి కలెక్టర్ రాజకీయ పార్టీల ప్రతినిధులకు వివరించారు. ఉప ఎన్నికలకు సంబంధించిన నోటిఫికేషన్ మార్చి 4వ తేదీన ఎన్నికల సంఘం విడుదల చేయనున్నట్లు ఆయన తెలిపారు. కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదలతో మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల నియోజకవర్గ శాసనమండలి పరిధిలోని మహబూబ్‌నగర్, నారాయణపేట, జోగులాంబ గద్వాల, నాగర్‌కర్నూల్,వనపర్తి, వికారాబాద్,రంగారెడ్డి జిల్లాలోఎన్నికల కోడ్ తక్షణం అమలులోకి వచ్చిందని ఆయన తెలిపారు. ఏప్రిల్ 4తో ఎన్నికల ప్రక్రియ ముగుస్తుందని ఆయన తెలిపారు.సభలు, సమావేశాలు,ర్యాలీలు, మైక్‌అనుమతులు,వాహన అనుమతులు సంబంధిత జిల్లా కలెక్టర్‌ల నుండి పొందవచ్చని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా కాంగ్రెస్ పార్టీజనరల్ సెక్రెటరీఎండి ఇద్రిస్, బిజెపి పార్టీ నుండి రాజేందర్‌రెడ్డి, కలెక్టర్ కార్యాలయ సూపరింటెండెంట్ అఖిల ప్రసన్న, ఎన్నికల డిటి జాఫర్ తదితరులు పాల్గొన్నారు.

రాజీనామా చేయడానికి ముందుకు వచ్చిన చైర్మన్, వైస్ చైర్మన్

బిఆర్ఎస్ కౌన్సిలర్లతో మాజీ మంత్రి సమావేశం..

వనపర్తి ప్రతినిధి,ఫిబ్రవరి 28,ప్రభాతవార్త: ఇటీవల చైర్మన్ వైస్ చైర్మన్ లుగా వద్దు అంటూ స్వంత పార్టీ కౌన్సిలర్లు అధికార పార్టీ కౌన్సిలర్ల తో కలిసి కలెక్టర్ తేజస్ నంద లాల్ పవర్‌కు వినతిపత్రంను అందచేయడం జరిగిన విషయం అందరికీ తెలిసిందే. ఈ విషయంపై బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లతో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి బుధవారం సమావేశాన్ని నిర్వహించడం జరిగింది.ముందుగా అందరితో విస్తృతంగా చర్చించిన తర్వాత స్వచ్ఛందంగా చైర్మెన్ గట్టు యాదవ్,వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ లు రాజీనీమా చేయడానికి ముందుకు వచ్చారు.అనంతరం మెజార్టీ సభ్యుల నిర్ణయం మేరకు బి.ఆర్.ఎస్ సభ్యులలో కొత్తవారికి అవకాశం ఇవ్వాలని నిర్ణయించడం జరిగింది.ఈ అభివృద్ధి,ప్రజలకు చేసిన సేవలలో కౌన్సిల్ చాలా మేరకు విజయవంతం అయ్యిందని అభిప్రాయం వ్యక్తం చేశారు.నూతన కౌన్సిల్ ఏర్పడి 4 సంవత్సరాల 2 నెలల్లో కాలంలో పట్టణంలో జరిగిన మిషన్ భగీరథ, రోడ్ల విస్తరణ,అంతర్గత రోడ్లు,అనేక అభివృద్ధి అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. మిగిలిపోయిన పనులను వేగవంతం చేయాలని ఆ దిశగా ముందుకు సాగాలని మాజీ మంత్రి సూచించారు.పార్టీ కౌన్సిలర్ల మధ్య కొంత అగాధం,మనస్పర్థలు ఏర్పడటం వలన అవిశ్వాసానికి పరిస్థితులు దారితీసాయన్నారు.ఈ సమావేశంలో చైర్మెన్ గట్టు యాదవ్, వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్,కౌన్సిలర్లు,కోఆప్షన్ సభ్యులు పార్టీ అధ్యక్షులు పి.రమేష్ గౌడ్,మీడియా సెల్ కన్వీనర్ నందిమల్ల అశోక్,తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు అందుబాటులో పోలీసు సేవలు

- గద్వాల జిల్లా ఎస్పీ రితిరాజ్

గద్వాల ప్రతినిధి ఫిబ్రవరి 28 ప్రభతవార్త: జిల్లా పోలీస్ కార్యాలయం కు వచ్చిన ప్రజావాణి ఫిర్యాదుల పై తీసుకున్న చర్యలను బాధితులు ఈ నెంబర్‌కు కాల్ చేసి తెలుసుకోవచ్చని జిల్లా ఎస్పీ రితిరాజ్ తెలిపారు. ప్రజావాణిలో భాగంగా జిల్లా పోలీసు కార్యాలయం కు వచ్చిన ఫిర్యాదులపై పోలీసు ఉన్నతాధికారులు తీసుకున్న చర్యలను తెలుసుకునేందుకు బాధితులు జిల్లాపోలీస్ కార్యాలయ రిసెప్షన్ నెం.08546 273000 కు కాల్ చేసి వివరాలు తెలుసుకోవచ్చని జిల్లా ఎస్పీ రితిరాజ్ తెలిపారు. జిల్లా పోలీస్ కార్యాలయానికి వచ్చిన ఫిర్యాదులపై అధికారులు తీసుకున్నా చర్యలను ఎప్పటికప్పుడు బాధితులు తమకు కావాలంటే తెలుసుకునేందుకు రిసెప్షన్ నెంబర్‌ను అందుబాటులోకి తేవడం జరిగిందని, ఫిర్యాదు దారులకు కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ ప్రజలకు సూచించారు. ప్రతి రోజు ప్రభుత్వ సెలవులలో మినహా ఉదయం10.30 గంటలనుంచి సాయంత్రం 6 గంటల వరకు ఈ నెంబర్ అందుబాటులో ఉంటుందని, బాధితులు తమ ఫిర్యాదుపై పోలీసు ఉన్నతాధికారులు చేపట్టినా చర్యలను ఈ నెంబర్‌కు కాల్ చేసి తెలుసుకోవచ్చునని జిల్లా ఎస్పీ తెలిపారు.

విద్యార్థులకు ఓటర్ నమోదుపై అవగాహన సదస్సు

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త: నాగర్‌కర్నూల్ జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ ఆదేశాల మేరకు డీఆర్డీఏ ఆధ్వర్యంలో నాగర్‌కర్నూల్ పట్టణంలోని ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ కామర్స్ డిగ్రీ పీజీ కళాశాల, వికాస్ కళాశాలలో విద్యార్థులకు ఓటర్ నమోదుపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా సైన్స్ అధికారి కృష్ణారెడ్డి విద్యార్థులకు ఓటర్ నమోదు ఓటు యొక్క ప్రాధాన్యత గురించి వివరించారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు నమోదు చేయించుకోవాలన్నారు. ఓటర్ హెల్ప్‌లైన్, ఎన్.వి.ఎస్.పి పోర్టల్ ద్వారా ఓటు నమోదు గురించి తెలుసుకోవడమే ధరఖాస్తు చేసుకోవచ్చునని తెలిపారు. ఓటర్ నమోదు వివరాల కోసం స్థానిక తహసీల్దార్ కార్యాలయం, బూత్ స్థాయి అధికారులను సంప్రదించాలని కోరారు. అనంతరం విద్యార్థులకు ఫారం-6 పత్రాలు అందించి ఓటు నమోదు చేయించుకునేందుకు చర్యలు తీసుకున్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మధుసూదన్ శర్మ, డీపీఎంలు అరుణాదేవీ, శ్రీనివాసులు, సిబ్బంది, కళాశాల అధ్యాపకులు తదితరులు ఉన్నారు.

8 నెలలుగా జీతాల్లేవ్

- 49మంది వీఆర్‌ఏల భవిష్యత్తు ప్రశ్నార్థకం
- అనారోగ్యంతో ఒకరు మృత్యువాత
- కనీసం పట్టించుకోని ఉన్నతాధికారులు
- గత ప్రభుత్వ నిర్ణయం..ప్రస్తుత అధికారుల అలసత్వం
- విధులు నిర్వర్తిస్తున్న వారికి సైతం జీతాల్లేవ్
- ఇక్కడి వారికి సర్దుబాటు చేయకుండా ఇతర జిల్లాల నుంచి 19 మంది భర్తీ

మహబూబ్‌నగర్ బ్యూరో, ఫిబ్రవరి28, ప్రభాతవార్త: ఎనిమిది నెలలు గా జీతాలు లేక వీఆర్‌ఏలు నానా ఇబ్బందులు పడుతున్నారు. ఇతర శాఖల్లో పని చేస్తున్న వీఆర్‌ఏలకు ఐడీ కార్డులు క్రియేట్ చేసి జీతాలు ఇవ్వాలని స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాలున్న ప్పటికీ కొందరు అధికారుల అలసత్వం వల్ల వీఆర్‌ఏలకు జీవితం ప్రశ్నార్థకంగా మారునున్నది. తమను విధుల నుంచి తొలగించి ఎని మిది నెలలు గడుస్తున్నా అటు జీతాలులేక. కుటుంబ పోషణ కరువై బతుకు భారమై దిక్కు తోచని స్థితి ఉండిపోయారు. ఇలా మహబూబ్‌నగర్ జిల్లాలోనే 49మంది ఉండడం గమనార్హం. పోస్టులు ఖాళీ లేకున్నా పూర్వపు వీఆర్‌ఏలకు కేటాయించి నాటి ప్రభుత్వం చేతులు దులుపుకోగా, ఇప్పటి వరకు అధికారులు సైతం వారికి ఎక్కడా సర్దుబాటు చేయకుండా, జీతాలు ఇవ్వకుండా ఇబ్బందు లకు గురి చేస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వీఆర్‌లను మున్సిపాలిటీల్లో వార్డు ఆఫీసర్లుగా సర్దుబాటు చేయాలని ప్రభుత్వం నుంచి గతంలో ఆదేశాలు వచ్చాయి. ఈ క్రమంలో సూపర్ న్యూమరీ పోస్టు లని చెప్పి జిల్లా ఉన్నతాధికారుల ఒత్తిడి వల్ల పోస్టులు లేకున్నా 9మంది వార్డు ఆఫీసర్లకుగానూ 35మంది వీఆర్‌ఏలను తీసుకున్నారు. ప్రభుత్వానికి వార్డు ఆఫీసర్‌గా 14పోస్టులు ఖాళీలు ఉన్నాయని లేఖ రాసి సీసీఎల్‌ఏ నుంచి 49మంది తీసుకున్నారు. అయితే ఉన్న ఖాళీల ప్రకారం పోస్టులు భర్తీ చేసినా అందరికీ జీతాలు అందేవి. ఇదిలా ఉండగా మహబూబ్‌నగర్ జిల్లాలో ఉన్న వీఆర్‌ఏలనే వివిధ శాఖల్లో సర్దుబాటు చేయకుండా ఇతర జిల్లాల నుంచి 19మంది వీఆర్‌ఏలకు వివిధ శాఖల్లో పోస్టింగ్ ఇవ్వడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. అయితే మహబూబ్‌నగర్ జిల్లలో 14 పోస్టులే ఖాళీలు ఉన్నాయని ప్రభుత్వానికి లేఖ రాసి 49మందిని ఎలాసర్దుబాటు చేస్తారు.ఆర్థిక శాఖ ఒప్పుకున్న పోస్టులు14 మాత్రమే.కాబట్టి వారికిమాత్రమే జీతాలు ప్రాసెస్ చేయ బడుతాయి. పోస్టులు ఖాళీలు లేవని ఎందుకు చెప్పలేదు.అవగాహన లేనివారిని తీసుకెళ్లి జూనియర్ అసిస్టెంట్ పోస్టులుఇచ్చారని ఆవేదనవ్యక్తం చేస్తున్నారు. కోయికొండకు చెందిన ఓ వీఆర్‌ఏ మహబూబ్‌నగర్‌లో వార్డు ఆఫీసర్ గా విధులు నిర్వర్తిస్తూ అనారోగ్యంతో కిడ్నీలు పాడైతే కనీసం ఎవరు పట్టించుకోలేదని, చనిపోయినా దహన సంస్కారాలకు కూడా సాయం అందలేదని వీఆర్‌ఏలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వానికి కూడా నివేదిం చలేదని,కనీసం ఇన్సురెన్స్ ఉన్నా నేడు బాధిత కుటుంబ రోడ్డున పడేది కాదని వాపోతున్నారు. కనీసం సీసీఎల్‌ఏ చుట్టూ తిరిగితే ఇతర జిల్లాలకు వెళ్లి విధులు నిర్వర్తించాలని చెబుతున్నారని, ఉన్న పాటిగా ఊరు, పిల్లల చదువులు, కుటుంబంఎలా వెళ్లాలని ప్రశ్నిస్తున్నారు. అధికారుల మాట వింటారనే నమ్మకం కలిగిన వారికి రెవెన్యు లోనే ఉంచారని, మాట విని వారిని మున్సిపాలిటీలోకి పంపించారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఎన్నికలతర్వాతవిధుల్లోకి తీసుకుంటామని గతంలో చెప్పి నేడు తమను పట్టించుకోవడం లేదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. భూత్పూర్‌లో 5 వార్డు ఆఫీసర్ పోస్టులకు 5మంది, మహబూబ్‌నగర్9పోస్టులకు 26మందిని, జడ్చర్లలో పోస్టులు లేకున్నా 18మందిని పంపారు.మున్సిపల్‌కమిషనర్లు సైతం ప్రజాపాలనకు, బిల్ కలెక్ట ర్లుగా తమ సేవలు వినియోగించుకొని జీతాలు ఇవ్వక పోవడం ఏంటని అడుగుతున్నారు. అధికారులను వారి కనుసన్నల్లో పెట్టుకోవాలని భావించిన గత ప్రభుత్వ ఆలోచన వల్లే నేడు తామంతా ఇబ్బందులు పడుతున్నామని వాపోతున్నారు.

ఎస్సీ, ఎస్టీ కేసుల్లో బాధితులకు నష్టపరిహారం అందించేందుకు చర్యలు చేపట్టాలి

- నారాయణపేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

నారాయణపేట ప్రతినిధి, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త: ఎస్సీ, ఎస్టీ కేసుల్లో బాధితులకు నష్టపరిహారం త్వరగా అందించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని విడియో కాన్ఫరెన్స్ హాల్‌లో షెడ్యూల్ కులాలు తెగల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లాస్థాయి విజిలెన్స్ మానిటరింగ్ కమిటి సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ కేసులకు సంబంధించిన నష్టపరిహారం కొంత ఆలస్యం జరుగుతుందని సి సెక్షన్ సిబ్బంది వేరే పనులు, ఎన్నికల విధులలో ఉండటం వల్ల జాప్యం జరిగిందని ఇకపై రెండు వారాలకోసారి నష్టపరిహారం చెల్లింపు విషయంలో సిబ్బంది దృష్టి పెట్టాలని కలెక్టర్ సూచించారు. కాగా 26 ఎస్సీ, ఎస్టీ కేసులలో 13 కేసులకు సంబంధించినవారి బ్యాంకు అకౌంట్ వివరాలు లేకపోవడంతో నష్ట పరిహారం అందలేదని ఆయన తెలిపారు.ఎస్సీ,ఎస్టీ కేసులు ఎక్కువగా మద్దూరు, కోస్గి మండలాల్లో ఉంటున్నాయని, అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ఉపకార వేతనాలు అందించేందుకు గతంలో ఆ విద్యార్థులకు కుల ధృవీకరణ పత్రాలు లేవని,ఆ సమస్యను గుర్తించి పాఠశాలల్లోనే రెవెన్యూ అధికారులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించి, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు అక్కడే కుల ధృవీకరణ పత్రాలు అందజేయడం జరిగిందని, ఇప్పటిదాకా జిల్లాలో దాదాపు 2500ల మంది విద్యార్థులకు ఏటా ఉపకార వేతనాలు అందుతున్నాయని ఆయన చెప్పారు. ఈ పార్లమెంట్ ఎన్నికల తర్వాత మళ్లీ ఒక సారి జిల్లాలోని 8 నుంచి 10వ తరగతి చదివే ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ఆయా పాఠశాలల్లోనే కుల ధృవీకరణ పత్రాలు అందించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్సీ, ఎస్టీ సంక్షేమ అధికారి కన్యాకుమారి, రెవెన్యూ, విద్యాశాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అంతకు ముందు సమావేశంలో జిల్లా ఎస్సీ యోగేష్ గౌతమ్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ కేసులో బాధితులకు నష్ట పరిహారంతో పాటు భద్రత కల్పించాలన్నారు.2022,2023,2024 సంవత్సరాలలో జిల్లాలో నమోదైన ఎస్సీ, ఎస్టీ కేసుల వివరాలు వెల్లడించారు. 40 ఎస్సీ, ఎస్టీ కేసులలో 13 కేసులు ఫాల్స్ కావడంతో వాటిని డిస్మిస్ చేయడం జరిగిందన్నారు. ఈ కేసులలో నష్టపరిహారం మూడు దశల్లో అందుతుందని ఆమూడు దశల గురించి ఎస్పీతెలిపారు.సమావేశంలో రెవెన్యూ జిల్లా అదనపు కలెక్టర్ అశోక్‌కుమార్,కమిటి సభ్యులు డీఎస్పీ నల్లపు లింగయ్య,డిసిఆర్బీ డీఎస్పీ మహేష్ ఎస్సీ కార్పోరేషన్ ఈడీ హరి నాథ్‌రెడ్డి,డిటిఓ యాదగిరి,డీఈఓ అబ్దుల్‌ఘని, డిఆర్‌డిఎ రాజేశ్వరి, ఆరోగ్యశాఖ అధికారి బిక్షపతి,మున్సిపల్‌కమిషనర్‌సునిత పాల్గొన్నారు.

ఉప ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించేందుకు సహకారం అందించాలి

- జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

మాట్లాడుతున్న జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

వనపర్తి ప్రతినిధి,ఫిబ్రవరి 28,ప్రభాతవార్త: మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల ఉప ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు తమవంతు సహకారం అందించాలని వనపర్తి జిల్లా ఎన్నికల అధికార తేజస్ నంద లాల్ పవార్ కోరారు. బుధవారం సాయంత్రము కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేసి స్థానిక సంస్థల ఉప ఎన్నిక నిర్వహణ ఏర్పాట్లు,ఓటరు బాబితా పై చర్చించారు.మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల ఉప ఎన్నిక నిర్వహించేందుకు ఫిబ్రవరి,26 న ఎన్నికల ప్రవర్తన నియమావళి అమల్లోకి వచ్చిందని తెలిపారు.మార్చి 4న నోటిఫికేషన్ విడుదల అవుతుందని 11వ తేదీ వరకు నామినేషన్లు వేయవచ్చుఅన్నారు.ఉమ్మడి మహబూబ్‌నగర్‌స్థానిక సంస్థల ఎన్నికలు ఉన్నందున నామినేషన్లు,ఉపసంహరణ మహబూబ్‌నగర్ లోనే ఉంటుందని తెలిపారు.12 నా నామినేషన్ల పరిశీలన,మార్చి 14న ఉపసంహరణ ఉంటుందని తెలిపారు.మార్చి, 28న తేదీన ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందన్నారు.ఏప్రిల్ 2వ తేదీన ఓట్ల లెక్కింపు ఉంటుందని తెలిపారు.వనపర్తి జిల్లాకు సంబంధించిన స్థానిక సంస్థల ప్రతినిధులు ఎంపిటిసిలు,జడ్పీటిసి లు,కౌన్సిలర్లు,శాసన సభ్యులు,పార్లమెంట్ సభ్యులుఇందులో ఓటర్లు ఉంటారని తెలిపారు. ఓటరు జాబితా ఇవ్వడం జరుగుతుందనీ,ఎవరిదైనా ఓటరు జాబితాలో పేర్లు లేకున్నా,మార్పు చేర్పులు ఉన్నా ఫారం 17ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.అసెంబ్లీ ఎన్నికల్లో ఏ విధమైన ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు లో ఉంటుందో అదేవిధంగా ప్రవర్తన నియామవళి స్థానిక సంస్థల ఎన్నికల్లో ను ఉంటుందని తెలియజేశారు.ప్రచారానికి సంబంధించి ఎలాంటి అనుమతులు ఇవ్వడంజరుగుతుందన్నారు.వనపర్తి జిల్లాకు సంబంధించిన స్థానిక సంస్థల ఓటర్లకు పోలింగ్ స్టేషన్ వనపర్తి ఆర్డీవో కార్యాలయంలో ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.ఎన్నికల ప్రశాంతంగా పారదర్శకంగా నిర్వహించేందుకు అందరూ సహకరించాలని కోరారు.ఈ సమావేశంలో ఆర్డీవో పద్మావతి,రాజకీయ పార్టీల తరపున టిఆర్ఎస్ నుండి సయ్యద్ జమీల్ ఎంఐఎం నుండి ఎంఏ రహీం బిజెపి నుండి దాసోజుప్రవీణ్,సిపిఎం నునండి మండ్లరాజు టిడిపి నుండి డి.బాలరాజు ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ నుండి నందిమల్ల త్రినాథ్ ఎస్,వేనా చారి తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి : జిల్లా కలెక్టర్

పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న కలెక్టర్

వనపర్తి ప్రతినిధి ఫిబ్రవరి28 ప్రభాతవార్త: వనపర్తి జిల్లాలో బుధవారం నుండి ప్రారంభమైన ఇంటర్మీడియట్ పరీక్షలను ప్రశాంత వాతావరణంలో పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో నిర్వహిస్తున్న ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షల నిర్వహణ తీరును, పరీక్షా కేంద్రంలో విద్యార్థులకు కల్పించిన మౌలిక వసతులను పరిశీలించారు. పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని రకాల మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయాలని సూచించారు. పరీక్ష జరుగుతున్న తీరుపై అధికా రులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. మొత్తం ఎంతమంది విద్యార్థులు హాజరయ్యారు. ఎంతమంది విద్యార్థులు పరీక్షకు గైర్హాజరు అయ్యారని ఇంటర్మీడియట్ నోడల్ అధికారిని ప్రశ్నించారు. స్పందించిన అధికారి జిల్లా వ్యాప్తంగా జరిగిన ఇంటర్మీడియట్ పరీక్షలకు 6940 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 6627 మంది విద్యార్థులు పరీక్షలు హాజరయ్యారని 313 మంది విద్యార్థులు గైర్హాజరు అయినట్లు తెలిపారు. ఇంటర్మీడియట్ నోడల్ అధికారి సి.మద్దిలేటి కలెక్టర్ వెంట ఉన్నారు.

ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధ కవితపై రాష్ట్ర స్థాయికి ఎంపికైన వెన్నచర్ల విద్యార్థి

విద్యార్థికి అవార్డు అందజేస్తున్న దృశ్యం

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త: తెలంగాణ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ మరియు రాష్ట్ర అటవీ మరియు పర్యావరణ సైన్స్ అండ్ టెక్నాలజీ సంయుక్తంగా నిర్వహించిన సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలనే అనే అంశంపై కవితల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వరంగల్ జిల్లాలో మహిళా డిగ్రీ కళాశాల ఆవరణలో సైన్స్ దినోత్సవం సందర్భంగా అభినందన సభ నిర్వహించారు.రాష్ట్ర స్థాయికి 5 కవితలు ఎంపిక కావడంతో వీటిలో జెడ్పీహెచ్ఎస్ వెన్నచర్ల ఉన్నత పాఠశాల విద్యార్థిని దీపిక రాసిన కవితకు మరియు గైడ్ టీచర్‌గా వ్యవహరించిన టి.రాజశేఖర్‌రావుకు కన్సోలేషన్ బహుమతిని అటవీ పర్యావరణ ప్రిన్సిపల్ సెక్రటరి వాణి ప్రసాద్, వరంగల్ జిల్లా కలెక్టర్ స్మితా పట్నాయక్,తెలంగాణ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ చైర్మన్ మెరుపాక మహేష్‌ల చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖాధికారి గోవిందరాజు, జిల్లా సైన్స్ అధికారి కృష్ణారెడ్డిలు అభినందించారు.

చోరీకి పాల్పడ దొంగలు

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త: నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని లక్ష్మీనగర్ కాలనీలో భారీ దొంగతనం చోటు చేసుకుంది. మంగళవారం జిల్లా కేంద్రంలోని లక్ష్మీ నగర్ కాలనీలో నివాసం ఉంటున్న మిడిదొడ్డి బుచ్చయ్య వివాహ వేడుకల్లో పాల్గొనేందుకు మంగళవారం ఉదయం కుటుంబ సభ్యులతో కలిసి హైదరాబాద్‌కు వెళ్లగా అదే రాత్రి ఇంటికి వేసిన తాళాలను పగులగొట్టి 9.30 కిలోల వెండితో పాటు రూ.70 వేల నగదు అపహరణకు గురైందని బాధితుడు బుధవారం పోలీసులను ఆశ్రయించారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు క్లూస్ టీం ఆధారంగా ఫింగర్ ప్రింట్స్ స్వీకరించారు. దాదాపు రూ.4 లక్షలు విలువ చేసే వెండి, రూ.70వేల నగదును కాజేశారని బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఎస్ఐమహేందర్ మాట్లాడుతూ వివాహ శుభకార్యాలకు వెళ్లేటప్పుడు ఖచ్చితంగా పోలీస్ స్టేషన్‌లో తమకు సమాచారమివ్వాలని, అలాంటప్పుడు పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు జరుగుతుందని, దొంగతనాలకు పాల్పడకుండా పోలీసులు సంరక్షణ కల్పిస్తారని తెలిపారు.


క్లూస్ టీం ద్వారా ఫింగర్ ప్రింట్స్ సేకరిస్తున్న దృశ్యం

మహబూబ్‌నగర్ వార్త

నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

గద్వాల్ ఆర్డీఓ చంద్రకళ బదిలీ

శ్రీకృష్ణస్వామిని దర్శించుకున్న మున్సిపల్ చైర్మన్

మల్దకల్ ఫిబ్రవరి 28 ప్రభాతవార్త: జోగులాంబ గద్వాల్ జిల్లా మల్దకల్ మండలంలోని సద్దలోనిపల్లి గ్రామంలో శ్రీస్వయంభూ శ్రీకృష్ణ స్వామిని బుధవారం మున్సిపల్ చైర్మన్ బియస్ కేశవ్, మున్సిపల్ కౌన్సిలర్లు దర్శించుకున్నారు. వారితో ప్రత్యేక పూజ కార్యక్రమాలు చేయించి మహా మంగళహారతి నిర్వహించారు. స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం అక్కడ జరిగిన జమ్మిచేడు కుర్వ శ్రీనివాసులు కుమార్తె వివాహ వేడుకల్లో మున్సిపల్ చైర్మన్ బియస్ కేశవ్‌హజరై నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ శ్రీను, జములమ్మ, ఆలయ కమిటీ మాజీ చైర్మన్ సతీష్,బిఆర్ఎస్ పార్టీ నాయకులు కోటేశ్, నాగులు యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ చిన్నారెడ్డిని కలిసిన రాజీవ్‌రెడ్డి

గద్వాల ప్రతినిధి ఫిబ్రవరి 28 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా తెలంగాణ మలిదశ ఉద్యమ స్థాపకులు, మాజీ మంత్రివర్యులు ఏఐసీసీ కార్యదర్శి టీపీసీసీ డిసిప్లనరీ కమిటీ చైర్మన్ డా.జి.చిన్నారెడ్డిని ఏఐసీసీ సౌత్ ఇండి యన్ కమ్యూనికేషన్స్ చైర్మన్ తెలంగాణయువజన కాంగ్రెస్ ఉపా ధ్యక్షులు, రాజీవ్‌రెడ్డి బుధవారం కలిశారు. ఈ సందర్భంగా అభి నందనలు తెలిపారు.

ఘనంగా టైలర్ల దినోత్సవం

రోగులకు పండ్ల పంపిణీ చేస్తున్న టైలర్లు

కొత్తకోట ఫిబ్రవరి 28 ప్రభాతవార్త: కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో టైలర్ల సంఘం అధ్యక్షులు రబ్బానీ (మాడ్రన్ టైలర్), ప్రధాన కార్యదర్శి సాగర్ (సాగర్ టైలర్) ఆధ్వర్యంలో టైలర్ల దినోత్సవాన్ని నిరాడంబరంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా టైలర్ల సంఘం అధ్యక్షుడు ఎండి రబ్బానీ, ప్రధాన కార్యదర్శి సాగర్‌లు మాట్లాడుతూ టైలర్లు రెడిమెడ్ దుస్తులు వచ్చిన తర్వాత సరైన ఉపాధి లేక కడు దయనీయ స్థితిలో జీవనం గడుపుతున్నారని రాష్ట్ర ప్రభుత్వం టైలర్లకు ప్లాట్లు కేటాయించి ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి 5 లక్షలు మంజూరు చేసి వయస్సు దాటిన టైలర్లకు 5వేల పెన్షన్ పథకం ప్రవేశపెట్టి అమలు చేయాలని కోరారు.

తప్పుడు వదంతులు నమ్మవద్దు : ఎస్ఐ

శ్రీరంగాపురం ఫిబ్రవరి28 ప్రభాతవార్త: ఇటీవల తరచూ సోషల్ మీడి యాలో వస్తున్న తప్పుడు వదంతులు నమ్మవద్దని శ్రీరంగపురం ఎస్సై వెంకటేశ్వర్లు మండల ప్రజలను బుధవారం ఒక ప్రకటనలో కోరారు. ఎస్సై మాట్లాడుతూ గ్రామాలలో కొత్త వ్యక్తులు సంచరిస్తే పోలీసులకు కాని, గ్రామంలోని ప్రజాప్రతినిధులకు కానీ సమాచారం ఇవ్వాలని ఆయ న కోరారు. ఇటీవల సోషల్ మీడియాలో పిల్లల కిడ్నాప్ గ్యాంగులు సంచరిస్తున్నాయనే వదంతులు వస్తున్నాయని ప్రజలు వాటిని నమ్మ వద్దని సోషల్ మీడియాలో అనవసరమైన పోస్టులతో ప్రజలను ఇబ్బందు లకు గురి చేయొద్దని, వదంతులు ప్రచారం చేసిన వారిపై శాఖపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు.

ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

వీపనగండ్ల,ఫిబ్రవరి28,ప్రభాతవార్త: మండల కేంద్రంలోని డాఫోడీల్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఉపాధ్యాయుల దినోత్సవాన్ని మరియు నేషనల్ సైన్స్ డే ను బుధవారం నాడు ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు ఎంతో కష్టపడి చదువుకొని ముందుకు ఎదగాలని వారన్నారు.అదేవిధంగా ప్రధానోపాధ్యాయుడు కేటాయించిన సమయసారిక అనుసరించి బోధించడం చేయడం జరిగిందని వారన్నారు.ఇందులో కలెక్టర్ తరుణ్ డీఈవో సాయిరాం ఎంఈఓ శ్రీచరణ్ పాఠశాల.ప్రధానోపాధ్యాయులుగా అఖిలేష్ యాదవ్ విధులు నిర్వహించారు.విద్యార్థులు ఉపాధ్యాయులుగా నియమించినందుకు గ్రామ పెద్దలుఉపాధ్యాయులు అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ బత్తుల రాముడు ఉపాధ్యాయులు లక్ష్మి కళ్యాణి పార్వతి రాజేశ్వరి మాసూమ్ తదితరులు పాల్గొన్నారు.

సిసి రోడ్డు నిర్మాణ పనులకు శ్రీకారం

ఆత్మకూర్,ఫిబ్రవరి 28,ప్రభాతవార్త: ఆత్మకూర్ మండలంలోని బాలకృష్ణపూర్ గ్రామంలో ఎన్నార్జిఎస్ నిధుల ద్వారా చేపట్టే సిసి రోడ్డు నిర్మాణ పనులను బుధవారం ఆత్మకూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పరమేష్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు తులసిరాజు యాదవ్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు రహమతుల్లా ఆధ్వర్యంలో సిసి రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ నిర్వహించి ప్రారంభించారు. గ్రామానికి 10 లక్షల రూపాయలతో ఎన్ఆర్జిఎస్ నిధుల నుండి చేపట్టే అభివృద్ధి పనులను వారం రోజుల్లోగా పూర్తి చేస్తామని అంతేకాకుండా గ్రామంలోని వివిధ అభివృద్ధి పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయనున్నట్లుగా వారు వెల్లడించారు.కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పడినటువంటి నూతన ప్రభుత్వంలో గ్రామానికి అన్ని విధాలులుగా సహాయ సహకారాలు అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు మహమూద్ ఖాజాచిరంజీవితదితరులతో పాటుగా సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు ప్రారంభం

ఆత్మకూర్,ఫిబ్రవరి 28,ప్రభాతవార్త: రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభమైనటువంటి ఇంటర్ ప్రథమ పరీక్షలలో భాగంగా బుధవారం రోజు ఆత్మకూర్ పట్టణంలోని ప్రభత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ప్రథమ పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి.పట్టణంలోని రెండు సెంటర్లలో పరీక్షలు నిర్వహించగా మొత్తం విద్యార్థులు 384 మంది విద్యార్థులకు గాను 29 మంది విద్యార్థులు హాజరైనట్లుగా కళాశాల పరీక్షల సూపరింటెండెంట్ భాగ్యవర్ధన్‌రెడ్డి విలేకరులకు తెలిపారు.ఇంటర్ ప్రథమ పరీక్షల సందర్భంగా ఆత్మకూరు ఎస్సై నరేందర్ ఆధ్వర్యంలో ప్రత్యేక పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

సమస్యలకు అడ్డాగా వారంతపు సంతలు

సంతలో కనీస సౌకర్యాలు కల్పించడంలో అధికారులు విఫలం

ఏండ్లు గడుస్తున్న ప్రత్యేక స్థలాలు లేని వైనం

ప్రధాన రహదారిపై సంత.. ఇబ్బంది పడుతున్న వినియోగదారులు

రేవల్లిలో ప్రధాన రహదారిపై కొనసాగుతున్న సంత

రేవల్లి ఫిబ్రవరి 28 ప్రభాతవార్త: వనపర్తి జిల్లాలో కొత్తగా ఏర్పాటు అయిన రేవల్లి శ్రీరంగాపురం మదనాపురం, చిన్నంబాయి, మండల కేంద్రాలలో వారపుసంతలో సమస్యలు తాండవిస్తున్నాయి. సంతల నిర్వహణలో ఆయా ఆదాయం అధికారులు కనీస వసతులు కల్పించడం లేదు. మండలాలు ఏర్పడి ఏడేళ్లు గడుస్తున్నా ఇప్పటికీ ప్రత్యేక స్థలాలు కేటాయించలేదు. తప్పని పరిస్థితుల్లో చెరువు వ్యాపారులు ప్రధాన రహదారులపై కూరగాయలు సామాగ్రి విక్రయించాల్సి వస్తుంది. రోడ్డు పై నిర్వహణలో కొనుగోలు దారులకు ఇబ్బందులు తప్పడం లేదు. సంత నిర్వహించి రోజు మండల కేంద్రాల్లో ట్రాఫిక్ సమస్య ఏర్పడుతుంది. రేవల్లిలో ప్రతి బుధవారం వారాంతపు సంత జరుగుతుంది. కొంకలపల్లి, నాగపూర్, తలుపునూరు, కేశంపేట తండా, రేవల్లి తదితర గ్రామాలునుంచి నిత్యవసరసరుకుల కోసం వస్తుంటారు. మూత్రశాలలు, మరుగుదొడ్లు త్రాగునీరు వసతి లేక చిరు వ్యాపారులు ఆయా గ్రామాల నుంచి వచ్చే వారు ఇబ్బందులు పడుతున్నారు. మహిళల పరిస్థితి దయనీయంగా ఉంటుంది. ప్రత్యేకంగా స్థలం లేకపోవడంతో కేశంపేట తలుపునూరు తండాల్లో వెళ్లే రోడ్డులో సంత నిర్వహిస్తున్నారు.వర్షం వస్తే కొనుగోలు దారులు అమ్మకదారులు పాట్లుతప్పడం లేదు. రోజంతా ఎండలో వర్షం కురిస్తే తడుస్తూ వ్యాపారం చేసుకోవాల్సి వస్తుందని మహిళల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు సంత నిర్వహణకు అవసరమైన స్థలాలను కేటాయించి షెడ్ల నిర్మాణం చేపట్టాలని వ్యాపారాలు కోరుతున్నారు.

స్థలాలు గుర్తించి కేటాయిస్తాం : ఎంపీడీఓ శంకర్ రేవల్లి

రహదారులకు ఇరువైపులా నిర్వహిస్తున్న సంతాలను జిల్లా వ్యాప్తంగా గుర్తిస్తాం.కొన్ని మండల కేంద్రాల్లో సంత నిర్వహణకు ప్రభుత్వ స్థలాలను కేటాయించేలా ఎంపీడీవో పంచాయితీ కార్యదర్శిలను ఆదేశాలు జారీ చేస్తాం.అయా చోట్ల కనీస సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తా.మండలాల వారిగాసంతల వివరాలు మండలం: రేవల్లి, మదనాపురం,శ్రీరంగాపురం,చిన్నంబాయి, గ్రామపంచాయితీలు 12,17, 08,17, సంత జరిగే రోజు బుధవారం, సోమవారం, శుక్రవారం, గురువారం,ఆదాయం రూపాయలను 59 వేల రెండు లక్షల 70000 రూపాయలు 51 వేల రూ.40 వేల రూపాయలు.

సైన్స్ ఫెయిర్‌తో సృజనాత్మకతను వెలుగులోకి తేవచ్చు

గద్వాల ప్రతినిధి ఫిబ్రవరి28 ప్రభాతవార్త: సైన్స్ ఫెయిర్ కార్యక్రమం వల్ల విద్యార్థులలో దాగి ఉన్న సృజనా శక్తి వెలుగులోకి వస్తాయని జిల్లా పరి షత్ చైర్మన్ సరిత అన్నారు. గద్వాల జిల్లా కేంద్రంలోని శ్రీ చైతన్య స్కూల్ నందు బుధవారం ఏర్పాటు చేసిన సైన్స్ ఫెయిర్ కార్యక్రమంలో గద్వాల జిల్లా జెడ్పీచైర్‌పర్సన్ సరిత పాల్గొన్నారు. సరితని స్కూల్ సిబ్బంది, విద్యార్థులు ఘనంగా స్వాగతం పలికి జ్యోతి ప్రజ్వలన చేయించారు. చిన్నారుల ఏర్పాటు చేసిన కళాకండాలు, సైన్స్ ఆవిష్కరణలు, నాటికలు, సంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. సరిత మాట్లాడుతూ శ్రీ చైతన్య స్కూల్‌లో ఏర్పాటు చేసిన సైన్స్ ఫెయిర్ కార్యక్రమానికి ఆహ్వానించిన స్కూల్ యాజమాన్యానికి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. చిన్నారులతో కలిసిపోవడం చాలా ఆనందంగా, అద్భుతంగా ఉందని చిన్నారుల ఆవిష్కరణలు ఎంతగానో ఆకట్టుకున్నాయన్నారు. చిన్నారులు తమ ఆవిష్కరణల గురించి చక్కగా వివరించారని తెలిపారు. ప్రతి విద్యార్థి తన అభిరుచులకు తగ్గట్టుగా వయసుకు మించిన ఆలోచన శక్తితో ఎంతో అద్భుతంగా కళాకృతులను, సాం స్కృతి కార్యక్రమాలను, ఏర్పాటు చేయడం బాగుందని ఆమె విద్యార్థులకు అభినందనలు తెలిపారు. సైన్స్ ఫెయిర్ లాంటి కార్యక్రమాలు చిన్నారుల సృజన శక్తికి పదును పెడుతుందని ఇటువంటి కార్యక్రమాలు చిన్నారులను భవిష్యత్తులో తమ లక్ష్యాలను నిర్ధారించుకునేందుకు చాలా ఉపయోగ పడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ తులసి, సిబ్బంది, కాంగ్రెస్ నాయకులు రామకృష్ణ, ఆనంద్, పులిపాటి వెంకటేశ్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ప్రభుత్వం నుండి అహోబిళ మఠంకు పట్టు వస్త్రాల సమర్పణ

ప్రభుత్వ ప్రతినిధిగా వెళ్లిన తెలంగాణ దేవదాయ శాఖ కమిషనర్ అనిల్‌కుమార్

ఎస్కార్ట్ మధ్య ఘన స్వాగతం పలికిన ఏపీ ప్రభుత్వం

పట్టువస్త్రాలు సమర్పించిన తెలంగాణ దేవాదాయ శాఖ అధికారులు

అలంపూర్ ఫిబ్రవరి 28 ప్రభాతవార్త: అహోబిళంలోని రుద్రవరంకు తెలంగాణ దేవదాయ శాఖ కమీషనర్ అనిల్‌కుమార్, జోగులాంబ ఆలయ ఈఓ పురేందర్ కుమార్ బుధవారం ఏపీలోని అహోబిళ మఠానికి చెందిన రుద్రవరం నరసింహ స్వామి వారి ఆలయానికి తెలంగాణ ప్రభుత్వం నుండి పట్టువస్త్రాల సమర్పించారు. తెలంగాణ దేవదాయశాఖ కమీషనర్ అనిల్‌కుమార్, జోగులాంబ ఆలయ ఈఓ పురేందర్ కుమార్, చైర్మన్ కృష్ణయ్య, ఆలయ ప్రధాన అర్చకులు ఆనంద్ శర్మ ఏపీలోని నంద్యా రుద్రవరంకు చేరుకున్నారు. అక్కడి అర్చకులు నిర్వాహకులు వీరికి ఘన స్వాగతం పలికారు. అహోబిళం మఠం పిలుపు మేరకు పూర్వం కాకతీయ వంశంలోని ప్రతాపరుద్రవర్మ అహోబిళం దగ్గరలోని రుద్రవరం అనే గ్రామంలో వారి ఆలయం నిర్మాణం చేశారు. అయితే ఈ విషయాన్ని ప్రస్తావిస్తూ అహోబిళ మఠం వారు తెలంగాణ ప్రభుత్వానికి ఓ లేఖ రాశారు. కాకతీయ నిర్మాణంతో ప్రతాపరుద్ర వర్మ కట్టించిన ఆలయంలో ప్రతి ఏటా బ్రహ్మోత్సవాలను జరుగుతున్నాయని, నాటి సాంప్రదాయానికి వన్నె తేచ్చేలా తరపున పట్టు వస్త్రాలు అందజేయాలని లేఖ రాశారు. దీంతో సీఎం రేవంత్‌రెడ్డి సదరు లేఖకు స్పందిస్తూ ఈ బాధ్యతలను రాష్ట్ర దేవాదాయ శాఖ కొండా సురేఖకు అప్పగించారు. దీంతో దేవదాయ శాఖ పట్టు వస్త్రాలు, ఇతర పూజా ద్రవ్యాలు, మంగళద్రవ్యాలను జోగులాంబ ఆలయానికి అప్ప కొండాసురేఖతో కలిసి వెళ్లాల్సిందిగా ఆలయ ఈవోకు ఉత్తర్వులు జారీ చేశారు. కాగా 28వ తేది తెలంగాణ దేవదాయ శాఖ కమిషనర్ అనిల్‌కుమార్ అహోబిళం దగ్గరలోని రుద్రవరంకు చేరుకోనున్నారు. ఈ సందర్భంగా కమీషనర్ అనిల్‌కుమార్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఆదేశాల మేరకు ఇక్కడికి రావడం జరిగిందని అధికానరిక లాంచనలతో పట్టు వస్త్రాలు సమర్పించడం జరిగిందన్నారు.

ప్రైవేట్ హస్పిటల్స్ వైద్య ఆరోగ్యశాఖలో రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

మాట్లాడుతున్న డిప్యూటీ డిఎంహెచ్ఓ అధికారి శ్రీనివాసులు

వనపర్తి టౌన్ ఫిబ్రవరి 28 ప్రభాతవార్త: వనపర్తి జిల్లాలో ఉన్న అన్ని ప్రవేట్ ఆసుపత్రిలో ఆయుర్వేదిక్, యునానికి, సిద్ధ హోమియోపతి, నేచురోపతి క్లినిక్స్ ప్రతి ఒక్కటి జిల్లా ఆరోగ్య శాఖ కార్యాలయంలో నందు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని డిఎంహెచ్ఓ డాక్టర్ జయచంద్ర మోహన్ తెలిపారు. కాన్పులు జరిపే హస్పిటల్ ఎంటిపి పర్మిషన్ తప్పకుండా జిల్లా వైద్య ఆరోగ్యశాఖలో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని అని అన్నారు.ఎంటిపి రిజిస్ట్రేషన్ లేని హస్పిటల్లో నడిపినట్లయితే ఆ యొక్క హస్పిటల్ లపై చట్టరీత్యా చర్యలు తీసుకోబడును.సిసెక్షన్ తగ్గించి నార్మల్ కాన్పులు అయ్యే విధంగా పెంచాలని పేషంట్లకి అదనపు వారం ఎక్కువగా అవుతుంది. అన్ని ఏడు రోజుల పాటు హస్పిటల్ ఉండవలసి వస్తుంది.కావున పేషెంట్లకి అదనపుభారం ఎక్కువగాఅవుతుంది. నార్మల్ డెలివరీ అయితే అదే రోజు పేషెంట్ ఇంటికి వెళ్తుంది. హస్పిటల్ ఖర్చు కూడా తక్కువగా అవుతుంది. ప్రతి నెల సి సెక్షన్ యొక్క వివరాలు జిల్లా వైద్య ఆరోగ్య శాఖలో వివరాలు పొందుపరచాలని వైద్య అధికారి తెలిపారు. సి సెక్షన్ ఏదైనా హస్పిటల్లో ఎక్కువగా అయితే ఆ యొక్క హస్పిటల్ పై చట్టరీత్యా చర్యలు తీసుకోబడునని డిప్యూటీ డిఎంహెచ్ఓ అధికారి శ్రీనివాసులు తెలిపారు.

చెరకు రైతులను ఆదుకోవాలి ఎమ్మెల్యేకు వినతి

ఆత్మకూర్,ఫిబ్రవరి 28,ప్రభాతవార్త: ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా చెరుకు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించే విధంగా ప్రభుత్వం పై ఒత్తిడి తేవాలని కృష్ణవేణి చెరుకు రైతు సంఘం అధ్యక్షులు కే రాజన్న నేతృత్వంలో బుధవారం రోజు మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి సిడబ్ల్యూసి సభ్యులు వంశీచందర్ రెడ్డి కి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలోని తమిళనాడు మహారాష్ట్ర కేరళ తదితర రాష్ట్రాలలో కేంద్ర ప్రభుత్వం రైతులకు ఇస్తున్నటువంటి సబ్సిడీని తెలంగాణ రాష్ట్రంలో కూడా అమలు చేయాలని వారు కోరారు.కృష్ణవేణి చెరుకు ఫ్యాక్టరీ ద్వారా రైతులకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని చెరుకు ఫ్యాక్టరీ సమీపంలో ఉన్నటువంటి మమ్మల్ని పల్లి గ్రామం నుండి చెరుకు ఫ్యాక్టరీ వరకు బిటి రహదారి నిర్మాణ పనులను తక్షణమే పూర్తి చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.కేంద్ర ప్రభుత్వం వరి గోధుమ పత్తి తదితర పంటలకు ఇస్తున్న మాదిరిగానే చెరుకు పంటకు కనీస మద్దతు ద్వారా ప్రకటించి భీమశాతాన్ని పెంచాలని వారు విజ్ఞప్తి చేశారు.ఈ మేరకు మక్తల్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చెరుకు ఫ్యాక్టరీ సంఘం ఆధ్వర్యంలో కలిసి వినతిపత్రం సమర్పించినట్లుగా వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా చిరుకు సంఘం అధ్యక్షులు కే రాజన్న ఉపాధ్యక్షులు ఆంజనేయులుసహాయకార్యదర్శి వెంకటేశ్వర్ రెడ్డి వాసారెడ్డి తదితరులు ఉన్నారు.

నివేదితలో పాఠశాలలో ఘనంగా సైన్స్‌డే

కొత్తకోట,ఫిబ్రవరి 28,ప్రభాతవార్త: జాతీయ సైన్స్‌డే ను పురస్కరించుకుని కొత్తకోట పట్టణ కేంద్రంలోని నివేదిత కాన్సెప్ట్ స్కూల్‌లో ఏర్పాటు చేసిన సైన్స్ ఎగ్జిబిషన్‌లో విద్యార్థులు తయారు చేసిన సైన్స్ ఎగ్జిబిట్స్ ఎంతగానో ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణ,మానవ శరీర నిర్మాణం,పకృతి విపత్తులు,కాలుష్య నివారణ,రాకెట్ ప్రయోగలాంటివి తయారు చేసి వివరించడం జరిగింది.ఈ సందర్భంగా చక్కగా తమ ప్రయోగలతో విజ్ఞానాన్ని ప్రదర్శించిన విద్యార్థులకు,సైన్స్ ఉపాధ్యాయురాలైన కవిత,యయున, కృష్ణ వేణిలను పాఠశాల ప్రిన్సిపాల్ చందర్యు, వైస్ ప్రిన్సిపాల్ వీణలు అభినందించారు.

పంచాయతీ కార్యదర్శుల ధర్నా.. ఎమ్మెల్యే చొరవతో విరమణ

ఆత్మకూర్,ఫిబ్రవరి 28,ప్రభాతవార్త: ఆత్మకూరు మండలంలోని రేచింతల గ్రామ పంచాయతీ కార్యదర్శి మన్యం పై అదే గ్రామానికి చెందిన తాజా మాజీ వార్డు సభ్యులు రాములు అకారణంగా దాడి చేయడాన్ని నిరసిస్తూ బుధవారం రోజు ఆత్మకూరు పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయం ముందు పంచాయతీ కార్యదర్శుల సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై జిల్లా పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షులు కృష్ణానాయక్ ప్రదీప్ కుమార్ తదితరులు మాట్లాడుతూ ప్రభుత్వ విధులు నిర్వహిస్తున్నటువంటి ఉద్యోగుల పై అకారణంగా దాడి చేయడం ఎంతవరకు నిర్వహిస్తున్నటువంటి ఉద్యోగుల పై కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎంపీటీసీ సభ్యులు బీసన్న ఆదేశంతో పంచాయతీ కార్యదర్శిపై దాడి చేయడానికి వారు తీవ్రంగా ఖండిస్తున్నట్లుగా తెలిపారు.ఈ మేరకు ఆత్మకూర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లుగా తెలిపారు.ధర్నా కొనసాగుతున్న సమయంలో మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పంచాయతీ కార్యదర్శులతో ఫోన్లో బదిలీస్తూ భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటానని స్పష్టమైన హామీ ఇవ్వడంతో పంచాయతీ కార్యదర్శులు ఆందోళన విరమించారు.అనంతరంఆత్మకూర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన సందర్భంగా రాజీ కుదుర్చుకుని ధర్నా విరమిస్తున్నట్లుగా ప్రకటించారు. ధర్నా కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు మానస మురళీ వెంకటపతి రాజు తదితరులు పాల్గొన్నారు.

శ్రీచైతన్య టెక్నోస్కూల్ ఘనంగా నేషనల్ సైన్స్ డే

వనపర్తి టౌన్,ఫిబ్రవరి 28,ప్రభాతవార్త: వనపర్తి పట్టణంలోని శ్రీ చైతన్య టెక్నోస్కూల్ నందు జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది.ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వనపర్తి జిహెచ్ఎం గణేష్ ఏజీఎం భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.చైర్మన్ మల్లెపాటి శ్రీధర్ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా విద్యార్థులకు చిన్నతనం నుండే సైన్స్ ఫెయిర్ పట్ల ఆసక్తి పెంపొందించుకుంటారని తెలియజేస్తూ విద్యార్థులను అభినందించడం జరిగింది.కార్యక్రమంలో కోఆర్డినేటర్ మధుగౌడ్,పాఠశాల ప్రిన్సిపాల్ జవహర్‌బాబు,ఇంచార్జ్‌ప్రతిమ,డీన్‌గోపీ మరియుపాఠశాలఉపాధ్యాయ బృందం పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ టికెట్ ఆలన్నకు ఇవ్వాలి

- బిఆర్ఎస్ పార్టీ మున్సిపల్ కౌన్సిలర్ల ఫ్లోర్ లీడర్ ఖాజా మైనుద్దీన్

కొత్తకోట ఫిబ్రవరి 28 ప్రభాతవార్త: దేవరకద్ర నియోజకవర్గంలో స్వల్ప మెజార్టీతో ఓటమిపాలైన మాజీ ఎమ్మెల్యే ఆలన్నకు బిఆర్ఎస్ పార్టీ నుండి మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ టికెట్ ఇవ్వాలని కొత్తకోట మున్సి పాలిటీ బిఆర్ఎస్ పార్టీ మున్సిపల్ కౌన్సిలర్ల ఫ్లోర్ లీడర్ ఖాజా మైనుద్దీన్ ఎక్స్ ద్వారా టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాజీ ఆర్థిక శాఖ మాత్యులు హరీష్ రావుకి ట్వీట్ చేశారు. వెనుక బడ్డా దేవరకద్ర నియో జకవర్గాన్ని 10 సంవత్సరాలు ఎమ్మెల్యేగా ఉంటూ పార్టీ లకుతీతంగా నియోజకవర్గాన్ని కష్టపడి అభివృద్ధి పథంలో నడిపించారని ఎమ్మెల్సీ పదవి వరిస్తే నియోజకవర్గంలో క్యాడర్‌కు అందుబాటులో ఉండి అధికారిక కార్యక్రమాల్లో పాల్గొని ఎమ్మెల్సీ నిధుల ద్వారా స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు ప్రాతినిధ్యం వహిస్తున్న వార్డులకు ప్రాంతాలకు నిధులు కేటాయించి ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆగిపోయిన పనులను గత ప్రభుత్వం కేటాయించిన నిధులను ఈ కొత్త ప్రభుత్వం హోల్డ్‌లో పెట్టి దారి మల్లిచ్చే ప్రయత్నం చేస్తుందని ఈ విషయంపై శాసన మండలిలో పోరాడి సాధించే సత్తా ఆలన్నకు ఉందని ఇంతేకాకుండా మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ నియోజకవర్గం అభివృద్ధి చేసే అవకాశాలు ఉన్నాయని దీంతో పాటు స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు ఎదుర్కొనే సమస్యలు శాసనమండలిలో ప్రస్తావించి పరిష్కరించే సత్తా ఆలన్నకు ఉందని అభిప్రాయపడ్డారు. ఈ విషయంపై సానుకూలంగా స్పందించి స్థానిక సంస్థల ఎమ్మెల్సీ టికెట్‌ను మాజీ ఎమ్మెల్యే ఆలన్నకు కేటాయించాలని కోరారు.

మాస్టర్ మైండ్ పాఠశాలలో ఘనంగా సైన్స్ మేళా

పెబ్బేరు,ఫిబ్రవరి28,ప్రభాతవార్త: సర్ సి.వి.రామన్ జయంతిని పురస్కరించుకొని మాస్టర్ మైండ్స్ పాఠశాలలో బుధవారం సైన్స్ మేళా,ఫుడ్ ఫెస్టివల్,చిన్నారుల ఫ్యాషన్ షో ఘనంగా నిర్వహించారు.ఎస్సై హరి ప్రసాద్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సైన్స్ మేళాలో భాగంగా గ్లోబల్ వార్మింగ్, చంద్రయాన్3,పర్యావరణ కాలుష్య నివారణ,హైడ్రాలిక్ లిఫ్ట్, రసాయన,భౌతిక శాస్త్ర ప్రయోగాలు,గుండె,ఊపిరితిత్తుల పనితీరు. శాస్త్ర, సాంకేతిక,భాషాపరమైన ప్రాజెక్టులను విద్యార్థులు ప్రదర్శించారు.ఈ సంద ర్భంగా ఎస్సై మాట్లాడుతూ విద్యార్థులలో శాస్త్రీయ ఆలోచనలు పెంచే విధంగా పాఠ్యాంశాలు రూపొందించాలిన్నారు.దీంతో సైన్స్ రంగంలో నోబు ల్ బహుమతి అందుకునే స్థాయికి విద్యార్థులు ఎదుగుతారని పేర్కొన్నారు. ఆత్మన్యూనతా భావాన్ని,ఓటమి భయాన్ని వీడి పరిశోధన రంగంలో రాణించి భారత కీర్తిప్రతిష్టలను అంతర్జాతీయంగా నిలపాలని ఆకాంక్షించారు.సివి రామన్‌ను జీవితాన్ని ఆదర్శంగా తీసుకోని పరిశోధన రంగంలో రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గౌనిబుచ్చార

ఇంటింటా భజన అభినందనీయం

●మాజీ మంత్రి వి. శ్రీనివాస్‌గౌడ్

పూజలో పాల్గొన్న మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త: రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా ఇంటింటా భజన కార్యక్రమాన్ని అచల భారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి ఆధ్వర్యంలో జిల్లాలో నిర్వహించడం అభినందనీయమని మాజీ మంత్రి వి. శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని నీలకంఠస్వామి దేవాలయంలో అచల భారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన అఖండ భజన కార్యక్రమంలో మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు. నీలకంఠ స్వామి దేవాలయ అభివృద్ధికి తన హయాంలో రూ. 5 లక్షలు ఇచ్చినట్లు చెప్పారు. రానున్న రోజుల్లో ఆలయ అభివృద్ధికి సహకారం అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్ గణేష్, కౌన్సిలర్ రామ్‌లక్ష్మణ్, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు శివరాజ్, మార్కెట్ కమిటి మాజీ ఛైర్మన్ రాజేశ్వర్, ప్రచార సమితి సభ్యులు నరెందర్, సతీష్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నవకాంత్, సతీష్ పాల్గొన్నారు.

మొల్ల క్యాలెండర్ పోస్టర్ ఆవిష్కరణ

మహబూబ్‌నగర్ బ్యూరో ,ఫిబ్రవరి28 ప్రభాతవార్త: బిసి సమాజ్ ముద్రించిన తొలి తెలుగు కవయిత్రి మొల్ల క్యాలెండర్ పోస్టర్‌ను మహబూబ్‌నగర్ పద్మా వతి కాలనీలోని మొల్ల విగ్రహానికి పూలమాల వేసి క్యాలెండర్ పోస్టర్‌ను బిసి సమాజ్ ఉమ్మడి పాలమూరు జిల్లా కన్వీనర్ ఎం. శ్రీనివాస్‌సాగర్, కుమ్మరి సంఘం పెద్దలతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌సాగర్ మాట్లాడుతూ 16వ శతాబ్దపు తెలుగు కవయిత్రి మొల్ల అని తెలుగులో తాను రాసిన రామాయణం మొల్ల రామాయణంగా ప్రసిద్ధి చెందిందని, మొల్ల రచన శైలి చాలా సులభతరంగా, సరళమైనదిగా ఉంటుందన్నారు. తాళ్ళపాక అన్నమయ్య భార్యతాళ్ళపాక తిమ్మక్క తర్వాత చెప్పుకోదగ్గ రెండవ తెలుగు కవయిత్రి మొల్ల అని ఆయన అన్నారు. కుమ్మరి సంఘం జిల్లా అధ్యక్షుడు బుగ్గన్న మాట్లాడూ కుమ్మరి కులంలో పెట్టి అంతపేరుగడించడం గర్వం చదగ్గ విషయమన్నారు. రామాయణమును వ్రాసిన కవయిత్రిగా గొప్పపేరు గడించడం గర్వకారణమన్నారు. మొల్ల ఏ విధమైన సాంప్రదాయ విద్యను అభ్యసించలేదని, తన సహజ పాండిత్యమునకు ఆ దేవుడే కారణమని మొల్ల చాలా సందర్భాల్లో చెప్పడం జరిగిందన్నారు. కార్యక్రమంలో బిసి సమాజ్ ఉమ్మడి జిల్లా కో కన్వీనర్ సవారి సత్యం, కుమ్మరి సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులురామచంద్రయ్య, జిల్లా ఉపాధ్యక్షులుటికె మల్లేష్, ఆంజనేయులు, నియోజకవర్గం అధ్యక్షులు నాగప్ప, పట్టణఅధ్యక్షులుమాసయ్య, గౌరవ సలహాదారులు వెంకటయ్య పాల్గొన్నారు.

శ్రీశైలంకు బయలుదేరిన శివస్వాములు

కెటిదొడ్డి, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త: జోగులాంబ గద్వాల జిల్లా కెటిదొడ్డి మండల కేంద్రంలోని శివస్వాములు జ్యోతిర్ముడితో శ్రీశైలంకు బయలుదేరిన కెటిదొడ్డి గ్రామ శివస్వాములు ఇరుముడితో శ్రీశైలం దేవస్థానం శివదీక్షా జ్యోతిర్ముడి సమర్పించేందుకు బుధవారం మండల కేంద్రంలోని శివాలయంలో ఇరుమడి కార్యక్రమం నిర్వహించారు. మార్చి 8 మహాశివరాత్రి సందర్భంగా మండల దీక్ష అర్ధ మండల దీక్ష స్వీకరించిన భక్తులు ఈ దీక్షా విరమణ సమయంలో జ్యోతిర్ముడి సమర్పిస్తారు. బుధవారం తెల్లవారు జామున శివాలయంలో శివుడికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి అనంతరం జ్యోతిర్ముడి వేసుకుని కెటిదొడ్డి మండల కేంద్రం నుంచి 28 మందిశివస్వాములు శ్రీశైలానికిబయలుదేరి వెళ్లారు. కార్యక్రమంలో గురుస్వాములు ఆర్. ఉరుకుందు డి. భీమన్న, శివస్వాములు, ముంత మహదేవ్, వీరన్న, శివ, రంగస్వామి, పాల సురేష్, తిరుమల్ తదితరులు ఉన్నారు.

ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

నారాయణపేట ప్రతినిధి, ఫిబ్రవరి28 ప్రభాతవార్త: స్థానిక దయానంద విద్యామందిర్ ఉన్నత పాఠశాల (ఇం.మీ.) లో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థినీ, విద్యార్థులు తయారు చేసిన ప్రయోగాలు స్థానిక చూపరులను, వివిధ పాఠశాలల విద్యార్థులను ఆకట్టుకున్నాయి. అనంతరం పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులుగా చక్కగా వారి వారి పాత్రలు పోషించి ఆకట్టుకున్నారు. ఈసందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ శ్రీకర్ని లక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులలో దాగిఉన్న నైపుణ్యాలను వెలికి తీయడానికి ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ కర్నిలక్ష్మి, ఉపాధ్యాయులు శేషగిరి, కునాల్, అంబ్రేష్, భీమేష్, చంద్రశేఖర్, మహేష్, శ్రీలత, శిల్ప, పాఠశాల కరస్పాండెంట్ కర్నిస్వామి పాల్గొన్నారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

ఉప్పునుంతల, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త: మండల కేంద్రంలోని బాలికల ప్రాథమికోన్నత పాఠశాలలో బుధవారం స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని బాల బాలికలు ఛాత్రోపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు పాఠాలను బోధించారు. రోజువారి ఉపాధ్యాయుల బోధనకు భిన్నంగా విద్యార్థులే ఉపాధ్యాయులై బోధించడంతో చిన్నారులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో 23 మంది ఛాత్రోపాధ్యాయులుగా వ్యవహరించారు. వీరిలో జిల్లా విద్యాశాఖ అధికారిగా సుమతి, మండల విద్యాధికారిగా గాయత్రి, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులుగా పూజ, పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా భరత్‌లు వ్యవహరించారు. చిన్నారులు చక్కటి వేషధారణతో పాఠశాలలో ఒక పండుగ వాతావరణం కల్పించి, వారి బోధన కౌశల్యాన్ని ప్రదర్శించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన ఉప్పునుంతల స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్‌రెడ్డి విద్యార్థులను అభినందిస్తూ, జీవితంలో ఒక మంచి లక్ష్యాన్ని నిర్ణయించుకొని దానికి తగ్గట్లుగా కష్టపడి చదివి మంచి ఉద్యోగంసాధించి ఉన్నతంగాఎదిగి చదువుకున్న పాఠశాల ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు మంచిపేరు తేవాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరసింహారెడ్డి, ఉపాధ్యాయులు వెంకటలక్ష్మి, రామచంద్రారెడ్డి, శేఖర్ ముదిరాజ్ పాల్గొన్నారు.

మానవ పురోగతికి సైన్స్ మూలం

సీవి రామన్‌ను ఆదర్శంగా తీసుకోవాలి

సివి రామన్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ప్రొఫెసర్లు, పియు అధ్యాపక బృందం

మహబూబ్‌నగర్ టౌన్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త: ఫిజిక్స్‌లో నోబెల్ పొందిన తొలి ఆసియావాసి అని సివి రామన్‌ను ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు శాస్త్రవేత్తలుగా ఎదగాలని పియు ఇంఛార్జి రిజిస్ట్రార్ డా. మధుసూదన్‌రెడ్డి ఆకాంక్షించారు. పాలమూరు యూనివర్సిటలో లైబ్రరీ ఆడిటోరియంలో ఇంటిగ్రేటెడ్ కెమిస్ట్రీ ఆధ్వర్యంలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని కెమిస్ట్రీ ఫర్ ఏ సస్టెన్యుబుల్ ఫ్యూచర్ అనే అంశంపై నిర్వహించిన రెండు రోజుల జాతీయ సదస్సుకు మధుసూదన్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మానవ జీవితంలో సైన్స్ పాత్ర అద్భుతమని, ప్రకృతిని మనం గౌరవిస్తే, ప్రకృతి మనలను గౌరవిస్తుందని, ప్లాస్టిక్ వ్యర్థ పదార్థాలను చెత్త కుండీలో వేయాలని, ఆ రోజుల్లో అధునాతనమైన పరికరాలు లేకపోయినా రామన్ తనఆలోచనలకూ ప్రయోగ రూపంలో జవాబు లభిస్తుందని నమ్మకంతో అడుగులు వేశారని గుర్తు చేశారు. మానవ సుస్థిర అభివృద్ధి లో కెమిస్ట్రీ పాత్ర ముఖ్యమైనదని, సైన్స్‌లో జరిగే నూతన ఆవిష్కరణలను గమనించాలని, ప్రకృతిని అర్థం చేసుకోవడమే సైన్స్ అని అన్నారు. కన్వీనర్ డా.శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ పదేళ్ల ఇంటిగ్రేటెడ్ కెమిస్ట్రీ విభాగానికి హోడ్‌లుగా పని చేసిన వారి సేవలను కొనియాడుతూ డా.నూర్జహాన్‌ను, డా.కిశోర్‌ను, డా.చంద్రకిరణ్‌ను, ప్రొ॥ మూర్తిని రామ్మోహన్‌లను సన్మానించారు. దాదాపు 100కు పైగా అబ్‌స్ట్రాక్ట్స్ వచ్చాయని, 200ల మెంబర్స్ రిజిస్ట్రేషన్ చేసుకున్నారని, బెస్ట్ పోస్టర్ ప్రజంటేషన్‌గా శుభ ఐఐటి హైదరాబాద్, రెండవ బెస్ట్ పోస్టర్ జె. ప్రశాంత్, సిఎస్ఐఆర్ ఐఐసిటి, మూడవ బహుమతి జె. జగదీష్, ఓయూ, కన్సొలేషన్ ప్రైజ్ రవిందర్‌రెడ్డి, కమల్లికు అప్రిసియేషన్ సర్టిఫికెట్స్‌తో పాటు నగదు ప్రైజ్‌ను ఇచ్చారు. కార్యక్రమంలో ఛైర్మన్ డా. చంద్రకిరణ్, ఈసీ మెంబర్ డా. నూర్‌జహాన్, ప్రొ॥ శివకుమార్, డా. కిశోర్, ప్రొ॥ఎన్‌వైఎస్ మూర్తి, ప్రిన్సిపాల్ డా. బషీర్ అహ్మద్, వైస్ ప్రిన్సిపల్ డా. కృష్ణయ్య, కో కన్వీనర్స్ కె. రామ్మోహన్, ఎస్. అయేషా, హష్మీ, డా.ఎస్.రవికుమార్, బి.సిద్ధరామగౌడ్, డా.రూపావాణి, డా.పి.రామరాజు, బేబీలత, డా. దీప్తిరెడ్డి, స్కాలర్స్, నాన్ టీచింగ్ స్టాఫ్ సత్యం, రఘు, శంకర్, అనిత, గాయత్రి, నాగమణి విద్యార్థులు పాల్గొన్నారు.

నృత్యం చేస్తున్న విద్యార్థిని

సమావేశంలో మాట్లాడుతున్న ఇంఛార్జి రిజిస్ట్రార్ డా. మధుసూదన్‌రెడ్డి

యూనియన్ నాయకులతో జరిగిన చర్చలు సఫలం

●మున్సిపల్ కార్మికుల సమ్మెను విరమింపజేసిన మున్సిపల్ చైర్ పర్సన్ ●రెండు నెలల వేతనాలు చెల్లింపు

అమరచింత,ఫిబ్రవరి 28,ప్రభాతవార్త: అమరచింత మున్సిపల్ కేంద్రంలోని మున్సిపల్ కార్మికులకు ఆరు నెలల పెండింగ్ వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ మున్సిపల్ కార్మికులు విధులు బహిష్కరించి బుధవారం రెండో రోజు తాహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ధర్నా చేస్తున్న మున్సిపల్ కార్మికులు తో అమరచింత మున్సిపల్ చైర్ పర్సన్ మంగమ్మ నాగభూషణం గౌడ్ చర్చలు జరిపారు. పెండింగ్ లో ఉన్న ఆరు నెలల వేతనాలు ఇవ్వాల్సి ఉందని అందులో భాగంగానే రెండు నెలలు వేతనాలు తక్షణమే చెల్లిస్తామని మున్సిపల్ కార్మికులకు రెండు నెలల వేతనాలకు సంబంధించిన చెక్కులు అందజేశారు. అలాగే పెండింగ్లో ఉన్న ఎనిమిది ఏరియల్ బడ్జెట్ సమావేశంలో బిల్లు ప్రవేశపెట్టి అమలు చేస్తామని మున్సిపల్ కార్మికులకు హామీ ఇచ్చారు. మున్సిపల్ కార్మికుల వేతనాల చర్చలు జిల్లా సహాయ కార్యదర్శి, ఆర్ ఎన్ రమేష్, బుచ్చన్న, మహంకాళి ప్రభాకర్, ప్రేమ్ కుమార్ జరిపిన చర్చలు సఫలమయ్యాయని సిఐటియు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐదో వార్డు కౌన్సిలర్ బిఎస్ రాజకుమార్. ఆత్మకూరు మార్కెట్ మాజీ వైస్ ఛైర్మన్ నాగభూషణం గౌడ్, మున్సిపల్ కార్మికులు హరికృష్ణ, సునీల్, రవీందర్, కాకి శీను, నాగరాజు, తిప్పన్న, ప్రదీప్ అజేందర్ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికులకు రెండు నెలల వేతనాల చెక్కు అందజేస్తున్న దృశ్యం

రైతులను అణిచివేస్తున్న మోడీ ప్రభుత్వం

కొత్తకోట,ఫిబ్రవరి 28,ప్రభాతవార్త: పంటలకు కనీస మద్దతు ధర చెల్లించాలని కోరుతూ ఢిల్లీ సరిహద్దుల్లో ఆందోళన చేస్తున్న రైతులను మోడీ ప్రభుత్వం క్రూరంగా అణిచివేతకు పాల్పడడంతో కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ కిసాన్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో బుధవారం చేపట్టిన భారీ ర్యాలీలో వనపర్తి జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు వేముల శ్రీనివాస్ రెడ్డి తో పాటు పెద్ద ఎత్తున రైతులుపాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రైతులపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని మండిపడ్డారు. రైతులపై ఏమాత్రం గౌరవం. ప్రేమ లేని బిజెపి ప్రభుత్వం ముమ్మాటికి రైతు వ్యతిరేక ప్రభుత్వమేనని, సాగు చట్ట ఉద్యమంలో 750 మంది రైతులను పొట్టన పెట్టుకున్న ప్రభుత్వం ఇప్పుడు రైతులు శాంతియుతంగా పంటకు కనీసం మద్దతు ధర కోసం పోరాడుతున్న రైతులపై క్రూరంగా కాల్పులు జరపడం బిజెపి ప్రభుత్వ విధానాన్ని బయట పెట్టిందన్నారు. కనీస మద్దతు ధర ఇస్తామని ఇచ్చిన హామీ వెంటనే అమలు చేయాలని స్వామినాథన్ కమిషన్ సూచించిన విధంగా రైతులకు కనీసం మద్దతు ధర కల్పించాలని, రైతులపై పెట్టిన ఆక్రమ కేసులను ఎత్తివేయాలని ఈ ర్యాలీలో నినాదాలతో హోరెత్తించారని తెలిపారు. ఈ ర్యాలీలో కిసాన్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాండురంగమ్ యాదవ్, ఆత్మకూర్ కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు వినయ్ కుమార్ రెడ్డి, అమ్మ చింత కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు లక్ష్మీకాంతరెడ్డి, గంగాధర్ రెడ్డి, బాలరాజు, రాములు, ప్రభుదాస్, సవరన్న, రాజేందర్, నాగన్న, తిరుపతయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

శాస్త్రీయ పరిజ్ఞానంపై ఆసక్తి పెంచుకోవాలి

● ప్రతి ఒక్కరూ వికసిత్ భారత్ కోసం పనిచేయాలి ● స్వదేశీ సాంకేతికతను ప్రోత్సహించాలి ● డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డా. ఎస్. విద్యారాణి

బిజినేపల్లి, ఫిబ్రవరి28 ప్రభాతవార్త: శాస్త్రీయ పరిజ్ఞానంపై ఆసక్తి పెంచుకుంటే భవిష్యత్‌లో శాస్త్రవేత్తలుగా ఎదిగే అవకాశం ఉంటుందని డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎస్.విద్యారాణి అన్నారు. అధ్యాపకులు విద్యార్థుల ప్రతిభా సామర్థ్యాలను గుర్తించి, ఆ దిశగా ప్రోత్సహించాలని కోరారు. పాలెంలోని శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో బుధవారం రసాయన భౌతిక శాస్త్ర అధ్యాపకులు శివ, కృష్ణతేజ ఆధ్వర్యంలో నేషనల్ సైన్స్ డే ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపల్ మాట్లాడుతూ ఇవాళ నేషనల్ సైన్స్‌డే అని, 1928లో ఫిబ్రవరి 28న సివి రామన్ ఎఫెక్ట్‌ను కనుగొన్నట్లు ప్రకటించారని చెప్పారు. ఈ ఆవిష్కరణకు 1930లోసైన్స్‌లో రామన్‌కు నోబెల్ బహుమతి లభించిందని నేటికి రసాయనాల పరమాణు నిర్మాణాన్ని అర్థం చేసుకోవడానికి రామన్ ఎఫెక్ట్ ఒక ముఖ్యమైన సాధనం అని వివరించారు. వికసిత భారత్ కోసం స్వదేశీ సాంకేతికత అనే థీమ్‌తో ఈ సంవత్సరం నేషనల్ సైన్స్ డేను జరుపుకుంటున్నామని తెలిపారు. సైన్స్‌లో నిజం ఉంటుందని ఖచ్చితత్వం ఉంటుందని ఊహలకు తావుండదని వివరించారు. స్వర్గం లేదు నరకం లేదు పునర్జనమ లేదు, అమరత్వం లేదు మనిషి పుడతాడు చనిపోతాడు అన్న ది ఒక్కటే నిజం అని చాటి చెప్పిన గొప్ప మహనీయులు సివి రామన్ అని కొనియాడారు. ప్రతి ఒక్కరు వికసిత భారత్ కోసం పని చేయాలని స్వదేశీ సాంకేతికతను ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఆయా శాస్త్ర విభాగాల నుండి క్విజ్ పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో అధ్యాపక బృందం నాగరాజు, సుష్మ, రాధాకుమారి, స్వప్న, రామకృష్ణ, నాగలింగం, రవికుమార్, రమేష్, యాదగిరి, హమీద్, మనోజ్‌కుమార్ విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతున్న ప్రిన్సిపల్ విద్యారాణి

వేసవిలో ప్రతి ఒక్క కూలికి ఉపాధి పనులు కల్పించాలి

వీపనగండ్ల,ఫిబ్రవరి28,ప్రభాతవార్త: వీపనగండ్ల మండలంలో ఈ ఏడాదిలో రబ్బి సాగు లేనందున వేసవిలో ప్రతి ఒక్క కూలీలందరికా పని కల్పించేందుకు కొత్తగా ఉపాధి పనులను వుంటనే గుర్తించాలని సిపిఐ అనుబంధ ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వంకాగోపాల్ డిమాండ్ చేశారు. బుధవారం వీపనగండ్ల మండలం బొల్లారంలో ఉపాధి హామీ పనులను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ..వర్షభావంతో భూమి గట్టిపడిందని, గడ్డపారలు దిగడం లేదన్నారు. చేపిన పనికిప్రభుత్వ లెక్కలప్రకారం కూలి ఇస్తామంటే గిట్టం న్నారు. కేంద్రం రోజుకు రూ.274 ఉపాధి కూలీ ఇవ్వాలని చెబుతున్నా, చేసిప పనికి లేక్కలు కట్టి కూలీ ఇవ్వటంతో రూ.150 నుంచి 200మధ్య లభిస్తోందన్నారు. నిత్యావపరాల ధరలు200శాతం నుంచి 300 శాతానికి పెరిగాయని ఈ కూలీ ఎలా సరిపోతుందని ప్రశ్నించారు. పెరిగిన ధరలతో పోలిస్తే కనీస కూలి రూ.600 ఇవ్వాలని డిమాండ్ చేశారు. గతంలో బ్యాలన్స్ ఉన్న ఉపాధి హామీ పనులనే ఇప్పుడు కొనసాగిస్తున్నారని, ఈ పనులు ఏ మూలకు సరిపోవన్నారు. యూపీఏ ప్రభుత్వంలో కమ్యూనిస్టు పార్టీలకు పార్లమెంటులో పోరాడిఉపాధి హామీ పథకం తెచ్చాయని గుర్తు చేశారు. అది పూర్తి ఫలితం ఇవ్వాలంటే కూలీలందరికీ పని, న్యాయమైన కూలి లభించాలన్నారు. గత వేసవిలో జిల్లాలో ప్రతిరోజు 14 నుంచి 16,000 మంది ఉపాధి హామీ పనులు చేశారన్నారు. ఒకసారి రబీసాగు జరిగిందని, ఈసారి రబీ సాగు లేనందున ఉపాధి హామీకి కూలీల సంఖ్య భారీగా పెరిగే అవకాశం ఉందన్నారు. గట్టి పనులు గుర్తిస్తే బాగుంటుందన్నారు. అంతేకాక ఉపాధి హామీ పనులకు అవసరమైన గడ్డిపార సలికపారా తట్టలు తదితర సామాగ్రిని నీడ కోసం టెంట్లు, తాగునీరు, ప్రాథమిక చికిత్సకు కిట్టు, తదితర వసతులను కల్పించాలని డిమాండ్ చేశారు.

గిరిజన ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

లింగాల, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త: మండల కేంద్రంలోని గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో బుధవారం విద్యార్థులే ఉపాధ్యాయులుగా వ్యవహరించి, తోటి విద్యార్థులకు చక్కటి విద్యాబోధన తీరు పలువురిని ఆకట్టుకుంది. ప్రధానోపాధ్యాయురాలుగా నీరజ, ఎటిడిఓ అధికారిణిగా నర్మద, డిటిడిఓ అధికారిణి అనూష, పీఈటీలు మాధవి, 54 మంది ఛాత్రోపాధ్యాయులుగా వ్యవహరించారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు మసమ్మ, పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

పేదలకు లబ్ధి చేకూరేందుకే రూ. 500లకే గ్యాస్ సిలిండర్

◆కాంగ్రెస్ పార్టీ నాయకులు నేరళ్లపల్లి సుధాకర్‌గౌడ్

బాలానగర్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో ఉన్న నిరుపేద కుటుంబాలకు రూ. 500లకే గ్యాస్ సిలిండర్‌ను కాంగ్రెస్ ప్రభుత్వం అందజేస్తుందన్నారు. ఆరు గ్యారంటీలను విడతల వారిగా ప్రారంభిస్తుందనికాంగ్రెస్ పార్టీనాయకులు నేరళ్లపల్లి సుధాకర్‌గౌడ్ పేర్కొన్నారు. కొన్నేళ్లుగా దేశంలో గ్యాస్ సిలిండర్ ధర భారీగా పెరిగిందని, పెరిగిన ధరల నుంచి మహిళలకు ఊరట కల్పించాలని భావించిన కాంగ్రెస్ ప్రభుత్వం రూ. 500లకే గ్యాస్ సిలిండర్ పథకాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా మంగళవారం ప్రారంభించినట్లు తెలిపారు. ఈ స్కీమ్‌తో 40లక్షల కుటుంబాలకు లబ్ధి కలుగుతుందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. లోపాలు గుర్తించి పథకంలో మార్పులు చేసుకుంటూ ప్రభుత్వం పాలన కొనసాగిస్తుందన్నారు. త్వరలోనే నేరుగాలబ్దిదారులు రూ.500లకే సిలిండర్ పొందేలా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తున్నట్లు సుధాకర్‌గౌడ్ తెలిపారు. మహిళా మణుల కోసం ప్రభుత్వంతీసుకుంటున్న చర్యలుఎంతో హర్షణీయమని, గ్రామస్తుల తరపున ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి, రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు సుధాకర్‌గౌడ్ పేర్కొన్నారు.

ప్రారంభమైన ఇంటర్మీడియట్ ఎగ్జామ్స్

ఇంటర్ పరీక్షలు రాయడానికి వెళ్తున్న విద్యార్థులు

బాలానగర్, ఫిబ్రవరి28 ప్రభాతవార్త: తెలంగాణ ప్రభుత్వం ఇంటర్మీడియట్ పరీక్షలను ఎంతో పకడ్బందీగా నిర్వహిస్తుంది. బుధవారం ఈ మేరకు బాలానగర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలు ప్రారంభమయ్యాయి. కళాశాలకు మొత్తం 436 మంది విద్యార్థులను అలాట్ చేయగా, 422 మంది హాజరయ్యారని, మరో 14 మంది గైర్హాజరైనట్లు కళాశాల ప్రిన్సిపల్ తెలిపారు. మొదటి రోజు లాంగ్వేజ్ సబ్జెక్టుకు సంబంధించి పరీక్షలురాయడం జరిగిందని, ఎలాంటి మాస్ కాపీయింగ్‌కు విద్యార్థులు పాల్పడలేదని కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు.

సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు

సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న దృశ్యం

వెల్దండ, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త: వెల్దండ మండల కేంద్రంలోని మొదటి వార్డులో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో మంజూరైన నిధులతో సీసీ రోడ్డు పనులకు ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చురామకృష్ణ భూమి పూజ చేసి టెంకాయలు కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాభివృద్ధి లో భాగంగా సీసీ రోడ్లు కూడా ఒక భాగమని, పనులను నాణ్యతగా చేపట్టాలని కాంట్రాక్టర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్యగౌడ్, రెడ్డి సేవా సమితి మండల అధ్యక్షులు యెన్నం కృష్ణారెడ్డి, కాంట్రాక్టర్ శశుపాల్‌రెడ్డి, ఆర్యవైశ్య మహాసభ మండల అధ్యక్షులు ఉప్పు ఆంజనేయులు, రామస్వామి, కిష్టాలు, సమీర్ అహ్మద్ షేక్, కానుగుల శ్రీనివాసులు, వలియోద్దిన్, అబ్దిన్, వెంకటయ్యతో పాటు తదితరులు ఉన్నారు.

పాఠశాలపై చర్యలు తీసుకోవాలని ఎంఈఓకు వినతి

వెల్దండ, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త: మండల పరిధిలోని కొట్ర గేటు వద్ద ఉన్న శాస్త్ర ఇంటర్నేషనల్ పాఠశాలపై విచారణ జరిపి చర్యలు తీసుకో వాలని ఎంఈఓ శంకర్‌నాయక్‌కు విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం అందించారు. వినతి పత్రం అందించిన వారిలో సంతోష్, మహేష్, రాహుల్, మల్లేష్ తదితరులు ఉన్నారు.

ఘనంగా జాతీయ వైజ్ఞానిక దినోత్సవం

వనపర్తి ప్రతినిధి ఫిబ్రవరి 28 ప్రభాతవార్త: జిల్లా కేంద్రంలోని గౌతమ్ మోడల్ స్కూల్‌లో గురువారం ఘనంగా జాతీయ వైజ్ఞానిక దినోత్సవం వేడుకలను నిర్వహించారు. ముఖ్య అతిథిగా మున్సిపాలిటీ చైర్మన్ గట్టు యాదవ్ స్థానిక వార్డు కౌన్సిలర్ అలైక్య తిరుమల్‌లు హాజరయ్యారు. చిన్నారులుతయారు ప్రదర్శనలను వారుతిలకించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

బిజినపల్లి, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త: మండల కేంద్రంలోని అంబేద్కర్ కాలనీకి చెందిన మొలగర రాములు అనారోగ్యంతో బుధవారం మృతి చెందాడు. బాధిత కుటుంబాన్ని రైతు సమితి మండల అధ్యక్షులు నెల్లికంటి మహేశ్వర్‌రెడ్డి, ఎంపిటిసి బాలస్వామి, మంగి కృపయ్య, కంపెనీల పర్వతాలు, గోపాలరాములు, ముల్గర పరశురాములు తదితరులు వారి కుటుంబాన్ని పరామర్శించారు. బాధిత కుటుంబానికి అన్ని వేళలా అండగా ఉంటానని మహేశ్వర్‌రెడ్డి హామీ ఇచ్చారు.

కష్టంతో కాక ఇష్టంతో చదవాలి

●పరీక్షల ముందు విద్యార్థులు భయాందోళనకు గురి కావద్దు

●ప్రముఖ మొటివేషన్ స్పీకర్ గంప నాగే

సిద్దయ్యపల్లి డబుల్‌బెడ్ ఇళ్లను సందర్శించిన మాజీ ఎమ్మెల్యే ఆల

సీనియర్ జర్నలిస్ట్ గొడుగు వెంకటయ్య ఇంటిలో మాజీ ఎమ్మెల్యే ఆల మాట ముచ్చట

భూత్పూర్,ఫిబ్రవరి 28,ప్రభాతవార్త: దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి బుధవారం సిద్దయ్యపల్లిలో తమ ప్రభుత్వ హయాంలో నిర్మించి ఇచ్చిన డబుల్ బెడ్ ఇళ్లను సందర్శించారు.జర్నలిస్ట్ కోటాలో మంజూరైన ఇద్దరు జర్నలిస్టులు గొడుగు వెంకటయ్య,కృష్ణమోహన్‌ల గృహ ప్రవేశాల ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.ఇందులో బుధవారం జరిగిన కృష్ణమోహన్ నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో సత్యనారాయణ వ్రతం ప్రత్యేక పూజలో మాజీ ఎమ్మెల్యే ఆల పాల్గొనగా కృష్ణమోహన్ కుటుంబ సభ్యులు భావోద్వేగానికి లోనయి మాజీ ఎమ్మెల్యే ఆల ముందు విలపించారు.అనంతరం ఇదివరకే గృహప్రవేశం చేసిన సీనియర్ వెంకటయ్య డబుల్ బెడ్ ఇంటిని మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి,మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్ సందర్శించి మంచినీటి సరఫరా,విద్యుత్ సరఫరాలగురించి అడిగి తెల్సుకున్నారు. మాజీ ఎమ్మెల్యే ఆల వెంట కౌన్సిలర్లు బాలకోటి,తూము శ్రీనివాస్‌రెడ్డితో పాటు నాయకులు సత్తూర్ రాకేష్‌గౌడ్ తదిరులు ఉన్నారు.నూతన గృహ ప్రవేశ ప్రత్యేక సత్యనారాయణ వ్రతానికి ట్రస్మా జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్ కిరణ్మయి దంపతులు,పట్టణ అధ్యక్షుడు వంశీమోహన్‌రెడ్డి తదితరులు హాజరయ్యారు.

కొనసాగుతున్న సిసి రోడ్లు నిర్మాణం

ఇటిక్యాల, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త: మండల పరిధిలోని కొత్త దేవరపల్లి గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద మంజూరైన 5 లక్షల రూపాయలతో చేపట్టే సిసి రోడ్డు నిర్మాణాన్ని బుధవారం మండల యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో పనులను ప్రారంభించారు. ఏఐసిసి కార్యదర్శి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ నేతృత్వంలో మంజూరైన 5 లక్షల రూపాయలతో సిసి రోడ్డు నిర్మాణం పనులు చేపడుతున్నట్లు గ్రామంలో వెంకటన్న ఇంటి నుండి రంగ స్వామి ఇంటివరకు 135 కి.మీ. దూరం వరకు సిసి రోడ్ల నిర్మాణం చేపడు తున్నట్లు పంచాయతీరాజ్ శాఖ అధికారుల ఎస్టిమేట్ ప్రకారం నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ రోడ్డు నిర్మాణం పనులు చేపడుతున్నట్లు రాజ్‌కుమార్ వివరించారు. గత పదేళ్ల బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వంలో కొత్తదేవరపల్లి గ్రామం అభివృద్ధికి నోచుకోలేదని కాంగ్రెస్ ప్రభుత్వంలో ఏఐసిసి కార్యదర్శి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్ నేతృత్వంలో గ్రామంలోని ప్రజ లకు అభివృద్ధి పనులు చేపట్టి అంతర్గత రోడ్ల స్థానంలో సిసి రోడ్లు, డ్రైనేజీల నిర్మాణాలు, ఇతర మౌలిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం నుండి నిధులు మంజూరు చేయించేందుకు కృషి చేస్తానని మండల యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజ్‌కుమార్ తెలిపారు.

విద్యార్థులలో సృజనాత్మకతను వెలికి తీయాలి

చిన్నచింతకుంట, ఫిబ్రవరి28 ప్రభాతవార్త : విద్యార్థులలో సృజనాత్మకతను వెలికి తీసేందుకే సైన్స్ ప్రదర్శనలను నిర్వహిస్తున్నట్లు లాల్‌కోట జడ్పీ ఉన్నత పాఠశాల జిహెచ్ఎం మురళీకృష్ణ తెలిపారు. బుధవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని పాఠశాలలోని సైన్స్ ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో విద్యార్థులకు సైన్స్‌డే కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సైన్స్ డే కార్యక్రమంలో విద్యార్థులు 50 రకాల ప్రయోగాల నమూనాలను తయారు చేసి కళ్లకు కట్టినట్లు వివరించారు. విద్యార్థులకు సైన్స్‌పై అవగాహన పెంచేందుకే సైన్స్ ప్రదర్శనలను ఏర్పాటు చేసినట్లు జిహెచ్ఎం తెలిపారు. గ్రామంలోని ఆయా పాఠశాలలకు చెందిన విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొని విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొని విద్యార్థుల ప్రయోగ నమూనాలను తిలకించారు. సైన్స్‌పై విద్యార్థులకు అవగాహన పెంచి సైన్స్ ప్రదర్శనకు ప్రోత్సహించిన సైన్స్ ఉపాధ్యాయులు భాగ్యలక్ష్మి, గంగయ్య, శరబంద,రాజులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం లక్ష్మికాంత్, విజయ్‌కుమార్, సుధాకర్‌రెడ్డి, చెన్నప్ప, లక్ష్మి స్వరూప,జ్యోతి, శ్రీనివాస్,సీఆర్పీ విజయసింహ, నరెందర్, పాల్గొన్నారు.

వత్తిడికి లోనుకాకుండా పరీక్షలు రాయాలి

భూత్పూర్,ఫిబ్రవరి 28,ప్రభాతవార్త: పబ్లిక్ బోర్డు పరీక్షలు టెన్త్ విద్యార్థులు ఎలాంటి వత్తిడులకు తావివ్వకుండా స్థితప్రజ్ఞతతో పరీక్షలు రాసి ఉత్తమ ఫలితాలను సాధించాలని దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూధన్‌రెడ్డి(జీఎంఆర్) అన్నారు.బుధవారం భూత్పూర్ పట్టణ కేంద్రంలోని కేఎంఆర్ ఫంక్షన్‌హాల్ లో జరిగిన మూడు మండలాల(భూత్పూర్,మూసాపేట,అడ్డాకుల) టెన్త్ విద్యార్థిని విద్యార్థుల మోటివేషన్ తరగతుల్ని ఎమ్మెల్యే జీఎంఆర్ కోరిక మేరకు ప్రముఖ ఇంటర్నేషనల్ మోటివేటర్ గంప నాగేశ్వరరావు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే జీఎంఆర్ మాట్లాడుతూ పరీక్షల ముందు టెన్త్ విద్యార్థులు ఎలాంటి వత్తిడులకు లోను కాకుండా నిమ్మళంగా.ఏకాగ్రతతోను,నిక్షింతతతో పరీక్షలు రాస్తే మంచి మార్కులు సాధిస్తారని,తద్వారా భవిష్యత్తులో ఉత్తమోత్తములు రాణిస్తారని చెప్పారు.టెన్త్ పరీక్షలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు తన తరఫున ప్రత్యేక బహుమతులు అందిస్తానని ఎమ్మెల్యే జీఎంఆర్ అన్నారు. టెన్షన్ ఫ్రీ విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధిస్తారు :విద్యార్థులు ఎప్పుడూ చిరునవ్వుతో విజయాలు సాధించాలని,టెన్షన్ ఫ్రీ విద్యార్థులు మాత్రమే అత్యుత్తమ ఫలితాలు సాధిస్తారని ఇంటర్నేషనల్ మోటివేటర్ గంప నాగేశ్వరరావు అన్నారు.విద్యార్థులు చిన్నప్పటి నుంచే మంచి క్రమశిక్షణ అలవరచుకోవాలని,దైవచింతన,గురుభక్తిఉన్నప్రతి విద్యార్థి జీవితంలో అపజయాలు చూడడని స్పష్టం చేశారు.పరీక్షల సమయంలో హడావుడిగా తావివ్వకుండా నిమ్మళంగా.నిక్షింతగా పరీక్షలు రాయాలని సూచించారు.మూడు మండలాలకు సంబంధించి టెన్త్ విద్యార్థిని విద్యార్థులు దాదాపు వెయ్యి మంది మోటివేషన్ తరగతులకు హాజరయ్యారు.గంప నాగేశ్వరరావు ఇచ్చిన మోటివేషన్ క్లాసుల్ని విద్యార్థిని విద్యార్థులు ఎంతో ఆసక్తితో విని,చూచి ఆనందించారు.ఉత్తమ ఫలితాలను సాధిస్తామని మోటివేటర్ గంప ముందు విద్యార్థిని విద్యార్థులు ప్రమాణం చేశారు.ఈ కార్యక్రమంలో భూత్పూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు లిక్కి నవీన్‌గౌడ్,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కేసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు హర్షవర్ధన్‌రెడ్డితో పాటు జిల్లా విద్యాశాఖాధికారి రవీందర్,ఏఎంఓ దుంకుడు శ్రీనివాస్,ఎంఈఓ నాగయ్య, భూత్పూర్ జెడ్పీహెచ్ఎస్ప్రధానోపాధ్యాయురాలు ఆనందమ్మ,తాటిపర్తి జెడ్పీహెచ్ఎస్ హెచ్ఎం సంగీతతో పాటుభూత్పూర్ మండల రిసోర్స్ పర్సన్స్ ఇక్రమ్,ఠాగూర్,కిషోర్,యాదయ్య ఉపాధ్యాయ సంఘాల నాయకులు సత్తూర్ బాల్‌రాజ్‌గౌడ్,రవిచంచల,రఘుకిరణ్‌రెడ్డి వివిధ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.ఎమ్మెల్యే జీఎంఆర్‌కు ప్రధానోపాధ్యాయురాళ్లు సంగీత,ఆనందమ్మ జ్ఞాపికలు అందజేశారు.

ప్రభుత్వ ఆదాయానికి గండి

ఈదుల చెరువులో ట్రాక్టర్‌లో ఇసుక తరలిస్తున్న దృశ్యం

వనపర్తి టౌన్ ఫిబ్రవరి 28 ప్రభాతవార్త: వనపర్తి జిల్లా కేంద్రంలోని ఈదుల చెరువులో ఇష్టానుసారంగా ఇసుక మాఫియాకు తెరలేపారు. పలు శాఖల అధికారులను మోసం చేస్తూ, ఇష్టానుసారంగా ఇసుకను రీసైకిలింగ్ చేస్తున్నారు. అర్ధరాత్రి వేళలో 8 గంటల నుండి ఉదయం 4 గంటల వరకు ఒక్కొక్కరు పదుల ట్రిప్పుల ఇసుకను అధికారుల కళ్లు కప్పి తరలిస్తున్నారు. ఈదుల చెరువు చుట్టూ ప్రాంతంలోని వెలసిన వందల ట్రాక్టర్ల ఇసుక డంపింగ్‌లు కొత్త ప్రభుత్వం వచ్చి రెండు నెలలు ముగిసే సారికి ఇసుక మాఫియా దళారీలపై ఉక్కుపాదం మోపింది. కానీ ఈదుల చెరువులో ఇసుకను పులిస్టాప్ పడేది ఎప్పుడో ఎదురు చూడాలి. చెరువులోని ఇసుకను అక్రమంగా తరలించడం వలన చెరువులో ఉన్నటువంటి పంట పొలాలు దెబ్బతింటున్నాయని రైతులు వాపోతున్నారు.

చిన్నారెడ్డికి పదవి రావడం హర్షించదగ్గ విషయం

● జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్ ● నేడు ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులుగా ప్రమాణ స్వీకారం చేయనున్న చిన్నారెడ్డి

వనపర్తి ప్రతినిధి,ఫిబ్రవరి 28,ప్రభాతవార్త: రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులుగా డాక్టర్ జి చిన్నారెడ్డి కి పదవి రావడం జిల్లా కాంగ్రెస్ పార్టీ పక్షాన శుభాకాంక్షలను జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్ తెలిపారు.బుధవారం జిల్లా కేంద్రంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వనపర్తి టౌన్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కదిరే రాములు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాజేంద్ర ప్రసాద్ యాదవ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాట్లాడారు.మాజీ మంత్రి డాక్టర్ జి చిన్నారెడ్డికి ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులుసోనియాగాంధీ రాహుల్ గాంధీ మల్లికార్జున కార్గేకి యావత్ మంత్రి వర్గానికి ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా శాసన సభ్యులందరికీ ధన్యవాదాలు తెలుసుతూ చిన్నారెడ్డి కి శుభాకాంక్షలు తెలుపుతున్నామన్నారు.కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ఆరోపణలను తిప్పి కొడుతూ రానున్న పార్లమెంట్ ఎలక్షన్లలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు.రెండు కోట్ల ఉద్యోగాలు సంవత్సరానికి భర్తీ చేస్తామని చెప్పి దేశయువతను మోసం చేసిందని,కులమతం మత్తులోదింపుతూ యువతనువేదికగా చేస్తున్న తప్పుడు ప్రచారాలను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు.గురువవారం ప్రజాభవనలో చిన్నారెడ్డి రాష్ట్ర ప్రణాళిక సంఘ ఉపాధ్యక్షులుగా బాధ్యతలు తీసుకుంటున్న సందర్భంగా కార్యకర్తలు పెద్ద ఎత్తున హైదరాబాద్ లోని మహాత్మ జ్యోతిబాయ్ పూలే ప్రజాభవన్‌కు తరలిరావాలని వారు కోరారు. రాజీవ్‌గాంధీ పంచాయతీరాజ్ సంఘటన విభాగానికి సంబంధించిన రాష్ట్ర స్థాయి సదస్సు హైదరాబాదులోని మల్లికా గార్డెన్ లో ప్రస్తుత ప్రజాప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధులు జిల్లాకు వంద మంది చొప్పున తరలి

సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

రావాలని పిసిసి నుండి ఆదేశించడం జరిగిందన్నారు.మార్చి 2వ తేదీన ఉదయం 10:00 నుండి సా 5:00 జరిగే ఈ సభకు ముఖ్యమంత్రి కూడా హాజరవుతారు అని కచ్చితంగా ఈ సభకు విజయవంతం చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో వనపర్తి పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ కదిరే రాములు,బిసి సెల్ జిల్లా అధ్యక్షులు కోట్ల రవి,కాంగ్రెస్ ఫిషర్మెన్ జిల్లా చైర్మన్ నందిమల్లయాదయ్య,వనపర్తి టౌన్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బి.కృష్ణ,మైనార్టీ సీనియర్ నాయకులు ఖమర్ మీయా,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చీర్ల జనార్దన్ సాగర్,రాగి వేణు,మండల అధ్యక్షులు వెంకట్‌నారాయణ,పెంటన్న,భాస్కర్,రిటర్మెంట్ఉద్యోగ సంఘం అధ్యక్షులు వేణచారి,జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు ఎంకజానం పేట నాగరాజు,యువజన కాంగ్రెస్ టౌన్ అధ్యక్షులు రాగి అక్షయ్,జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ చంద్రశేఖర్,మైనార్టీ నాయకులు సామద్,సేవాదళ్ జిల్లా అధ్యక్షులు జాన్ ఎం.డి ఇర్షద్,దారపోగు శివకృష్ణ ద్వారా పోగు శివ గద్వాలఆంజనేయులు,బాలరాజు,సందీప్,నరసింహా అబ్దుల్లా,ఎన్ ఎస్ యుఐవెంకటేష్,ఎంట్ల రవి,పాత కోట రవీందర్,తదితరులు పాల్గొన్నారు.

శ్రీఉమా రామలింగేశ్వరస్వామి నూతన ఆలయంలో లక్ష్మి సరస్వతి హోమాలు

రాజాపూర్, ఫిబ్రవరి28 ప్రభాతవార్త: శ్రీ ఉమా రామలింగేశ్వరస్వామి నూతన ఆలయంలో లక్ష్మి సరస్వతి హోమాలు ఘనంగా నిర్వహించారు. బుధవారం మండల పరిధిలోని చొక్కంపేట గ్రామంలో నూతన శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి ఆలయంలో గణపతిపూజ , యగశాల ప్రవేశం నవగ్రహ, వాస్తు, క్షేత్రపాలక యోగిని లింగంతోభద్ర, సర్వతోభద్ర మండల పూజ, అగ్ని ప్రతిష్ట, గణపతి నవగ్రహ, వాస్తు, రుద్ర, దుర్గా, లక్ష్మి సరస్వతి హోమాలు, అభిమన్యురెడ్డి దంపతులతో పాటు వారి కుటుంబ సభ్యులు, దాదాపు 30 జంటలు హోమాలు నిర్వహించారు. అంతకు ముందు గ్రామ ప్రజలు అభిమన్యురెడ్డి కుటుంబ సభ్యులకు గ్రామస్తులు మంగళ హారతులు, భాజా భజంత్రీలు, పూలవర్షం, కురిపిస్తూ భారీ గజమాలతో సత్కరించి, గ్రామ బొడ్రాయి నుంచి నూతన శ్రీ ఉమా రామలింగేశ్వర సావమి ఆలయం వరకు ఘనంగా స్వాగతం పలికారు. ఆలయానికి చేరుకున్న చించోడ్ అభిమన్యురెడ్డి, చించోడు గిరిధర్‌రెడ్డి, ఆలయ సమీపంలోని రేణుకదేవి జ్ఞాపకార్థం నూతనంగా ఏర్పాటు చేసిన కళ్యాణ మండపాన్ని దేవాలయాన్ని ప్రారంభించారు. అభిమన్యురెడ్డి వారి నాయనమ్మ కీ॥శే॥అయిన రేణుకాదేవి, శ్రీధర్‌రెడ్డి, జ్ఞాపకార్థంగా గ్రామంలో నూతన శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి దేవాలయం నిర్మించిన ఆయన తల్లిదండ్రుల చించోడ్ గిరిధర్‌రెడ్డి, జయమాల రెడ్డిలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ ఆయన మాట్లాడుతూ శ్రీఉమారామ లింగేశ్వరస్వామి ఆలయం ఆ పరమశివుడి కృపతో గుడి నిర్మించడం జరిగిందని ఈ ప్రాంతంలో ప్రజలకు శివాలయం లేక నానా ఇబ్బందులకు గురవుతూ ఆలయాన్ని నిర్మించాలని ప్రజల కోరిక మేరకు ఈనూతన ఆలయం

అభిమన్యురెడ్డి దంపతులకు స్వాగతం పలుకుతున్న దృశ్యం, హోమంలో పాల్గొన్న భక్తులు

నిర్మించడం జరిగిందన్నారు. ఈ ఆలయంతో పాటు చొక్కంపేట ఉమ్మడి గ్రామం పరిసర గ్రామ తండావాసులకు వివాహాలతో పాటు చిన్న చిన్న శుభకార్యాలకు స్థలంలేక ఫంక్షన్ చేసుకోవడానికిదూర ప్రాంతాలకు వెళ్లవలసి వస్తుందని ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని మా నాయనమ్మ రేణుకాదేవి జ్ఞాపకార్థం ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడకూ డదని నూతన ఫంక్షన్ హాల్ నిర్మించడం జరిగిందన్నారు. గురువారం శివ పార్వతి,నవగ్రహ,నాగధ్వజ యాత్ర, మూర్తి ప్రతిష్ట, కుంభహారతి తదితర కార్యక్రమాలు ఉంటాయని ప్రజలందరు భారీ సంఖ్యలో పాల్గొని విగ్రహ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన ప్రజలను కోరుతూ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖంగా జీవించాలని భగవంతున్ని కోరుతున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,యువజన సంఘనాయకులు, వివిధ గ్రామాల ప్రజా ప్రతినిధులు, నాయకులు,గ్రామయువకులు,ఆడపడుచులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రశాంతంగా కొనసాగిన ఇంటర్మీడియట్ పరీక్షలు

కల్వకుర్తి, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త: ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలు ప్రశాంతంగా బుధవారం కొనసాగాయని పరీక్షల చీఫ్ సూపరింటెండెంట్ ఎ.సురేందర్‌రెడ్డి తెలిపారు. కల్వకుర్తి పట్టణంలో 7 పరీక్ష కేంద్రాల్లో మొదటి సంవత్సరం విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. మొదటి రోజు తెలుగు,హిందీ, ఊర్దూపరీక్షలకు 1558 మంది విద్యార్థులు పరీక్షలు రాయాల్సి ఉండగా, 1473 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. 98 మంది గైర్హాజరైనట్లు తెలిపారు.

నేడు డయల్ యువర్ డీఎం

కల్వకుర్తి, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త: కల్వకుర్తి ఆర్టీసీ డిపో పరిధిలో ఉన్న వ్యాపారులు, ప్రయాణీకులు, విద్యార్థులు, ఉద్యోగస్తులు డిపో అభివృద్ధి సలహాలు సూచనల కోసం గురువారం డయల్ యువర్ డీఎం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు డిపో మేనేజర్ వి.సుభాషిని బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సలహాలు, సూచనల కోసం 9959226262 ఫోన్ నెంబరుకు అందించాలని డిపో మేనేజర్ సుభాషిణి పేర్కొన్నారు. మధ్యాహ్నం 12 గంటల నుంచి 1 గంటల వరకు అందుబాటులో ఉంటానని తెలిపారు.

పట్టుదలతో కృషి చేస్తే ఏదైనా సాధించవచ్చు

కల్వకుర్తి, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త: పట్టుదలతో సాధన చేస్తే సాధించలేనిది ఏది ఉండదని, ప్రతి విద్యార్థి దీనిని గుర్తుంచుకోవాలని క్లాస్మెట్ క్లబ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కలిమిచెర్ల రమేష్ అన్నారు. విద్యార్థులు శాస్త్ర సాంకేతిక రంగాల్లో రాణించేందుకు పట్టుదలతో కృషి చేయాలన్నారు. బుధవారం సి.వి. రామన్ జయంతి సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సైన్స్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పలు పోటీలు ప్రయోగాలు నిర్వహించారు. అనంతరం సాయంత్రం పాఠశాల ఆవరణలో క్లాస్మెట్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా క్లాస్మెట్ క్లబ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కలిమిచెర్ల రమేష్ మాట్లాడుతూ క్లాస్మెట్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తున్నామన్నారు.ప్రతి విద్యార్థి ఇష్టంగా చదువుకుంటే ఉన్నత స్థానాలకుచేరుకుంటారన్నారు.కార్యక్రమంలో వాసవీక్లబ్ అధ్యక్షులు శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు శోభన్‌బాబు, శ్రీనివాస్, నర్సి రెడ్డి, జంగయ్య ఉన్నారు.

సీసీ రోడ్లకి భూమి పూజ

అలంపూర్ ఫిబ్రవరి 28 ప్రభాతవార్త: వడ్డేపల్లి మండలం రామాపురం రూ.25 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు పనుల నిర్మాణానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి జగన్‌గౌడ్ బుధవారం భూమి పూజ చేశారు. గ్రామంలో ఏఐసిసి సెక్రెటరీ, మాజీ ఎమ్మెల్యే డా.ఎస్.ఏ.సంపత్‌కుమార్ సహకారంతో గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని ఆయన తెలిపారు. గ్రామంలో ఎస్సీ, బీసీ హాస్టల్ నుండి ఎస్సి, బిసి కాలనీలలో సీసీ రోడ్ల నిర్మాణం పనులు చేపట్టినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలోమండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బంగారు రామకృష్ణరెడ్డి,ఏఈ లక్ష్మికాంత్‌రెడ్డి, వర్క్ ఇన్స్పెక్టర్ వల్లి వజీర్, సుల్తాన్, రాముడు, బజారి, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

లింగాల, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అంబట్‌పల్లి పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం బుధవారం ఘనంగా జరుపుకున్నారు. పాఠశాలలో సివి రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సివి రామన్ ఎఫెక్ట్ కనుగొన్న రోజు సందర్భంగా పాఠశాలలో విద్యార్థులు సైన్స్‌కు సంబంధించిన రంగవల్లుల పోటీలు, క్విజ్,ఉపన్యాస పోటీలు నిర్వహించి, గెలుపొందిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శేఖర్, సైన్స్ ఉపాధ్యాయులు శ్రీనివాసులు, అరవింద్, వెంకటరాజు, జంగయ్య, పరశురాములు, శ్రీను, విష్ణు, సుందరయ్య, సునితమ్మ, స్వరూప,చాంప్లి, రవికుమార్,అశ్రఫ్, అహ్మద్, అబ్దుల్లా రహీమా పాల్గొన్నారు.

కెటిదొడ్డి, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త: మండల పరిధిలోని పాతపాలెం గ్రామంలో జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాల జాతీయ వైజ్ఞానిక దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులలో శాస్త్రీయ వైఖరి, శాస్త్రీయ దృక్పథం, ఆలోచించడం ప్రయోగాలు చేయడం మొదలైన అంశాలన్ని సైన్స్‌తో పెంపొందించవచ్చు, అభివృద్ధి చెందవచ్చని పాఠశాల హెచ్ఎం పాగుంటన్న విద్యార్థులకు తెలిపారు. అదేవిధంగా సైన్స్ డేనాడు విద్యార్థులకు ఉపన్యాస పోటీలు, క్విజ్ పోటీలు రైటింగ్ సైన్స్, రంగోలి వంటి కార్యక్రమాలు నిర్వహించి బహుమతులను ప్రధానం చేయడం జరిగింది. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం పాగుంటన్న, ఉపాధ్యాయులు రాంబాబు, వెంకటేశ్వర్‌గౌడ్, రాఘవ, రఘు, పాండునాయక్, శ్రీనివాసులు, వెంకటరెడ్డి, రియాజ్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

నేటినుంచి సయ్యద్ రహమాన్ ఉర్సుఉత్సవాలు

చిన్నచింతకుంట, ఫిబ్రవరి28 ప్రభాతవార్త: నేటినుంచి అప్పంపల్లిలో హజరత్ సయ్యద్ అబ్దుల్ రెహమాన్ ఉర్సు ఉత్సవాలు ప్రారంభం కానున్నాయని ఉర్సు ఉత్సవాల కార్యదర్శి జి. శంకర్ తెలిపారు. గురువారం అప్పంపల్లి గ్రామంలోని కార్యదర్శి ఇంటి నుంచి గంధం ఊరేగింపుగా దుర్గా షరీఫ్‌కు సమర్పించుట, మార్చి 1న దీపాలంకరణ, ఆధ్యాత్మిక దివ్య ఖవాలి,భక్తి భజనలు నిర్వహించుట, 2న ఖురాన్ పఠనం, ప్రసాదాలు పంచుట, దివ్యజ్ఞాన ఖవాలి గానం కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. ఈ ఉర్సు ఉత్సవాలకు ముఖ్య అతిథులుగా తాండూరు నుంచి సయ్యద్ నిజాముద్దిన్ హరూని,సయ్యద్ అబ్దుల్‌సాబెర్‌పాషా, సుకుమార్ గౌడ్(దుప్పల్లిఉర్సు)లుహాజరవుతారనిఉర్సు ఉత్సవాల నిర్వాహకులుకరుణాకర్‌గౌడ్,రవికుమార్‌గౌడ్, ఆంజనేయులుగౌడ్ తెలిపారు.

అభిమన్యురెడ్డికి రుణపడి ఉంటాం..

రాజాపూర్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త: చొక్కంపేట గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పరుస్తున్న చించోడ్ అభిమన్యురెడ్డికి వారి కుటుంబ సభ్యులకు రుణపడి ఉంటామని ఉమ్మడి దొండ్లపల్లి రైతు బంధుగ్రామ అధ్యక్షుడు వెంకటేష్ పేర్కొన్నారు. చొక్కంపేట గ్రామంలో నూతన శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి ఆలయంలో వివిధ విగ్రహాల ప్రతిష్ట కార్యక్రమం సందర్భంగా బుధవారం ఉమ్మడి దొండపల్లి గ్రామ రైతు బంధు అధ్యక్షుడు వెంకటేష్ మాట్లాడుతూ చించోడ్ అభిమన్యురెడ్డి వారి కుటుంబానికి ఉమ్మడి దొండపల్లి గ్రామ ప్రజలను ఎప్పుడు రుణపడి ఉంటామని మా గ్రామాన్నిఅన్ని రంగాలలో అభివృద్ధిపరుస్తూ ప్రజలు అడగకవ ముందే శివపార్వతులు కొలువుదీరిన దేవాలయం కళ్యాణ మండపం, గ్రామంలోని డ్రైనేజీ, సిసి రోడ్లతో పాటు గ్రామంలోని ప్రతి కుటుంబానికి ఆర్థికంగా అన్ని విధాలుగా అండగా నిలుస్తున్న చించోడ్ అభిమన్యురెడ్డికి వారి కుటుంబానికి ఎప్పుడు రుణపడి ఉంటామని ఆయన వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

అయిజ ఎంపీపీగా ఎన్నికైన ప్రహ్లాదరెడ్డి

అయిజ ఫిబ్రవరి 28 ప్రభాతవార్త: మండల పరిషత్ భవనంలో ఏర్పాటు చేసిన మండల అధ్యక్షుడు ఎన్నికల్లో ఉప్పల గ్రామ ఎంపీటీసీ ప్రహ్లాదరెడ్డి అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గతంలో ఎంపీపీగా ఉన్న ఉత్తనూర్ తిరుమల్‌రెడ్డి హఠాన్మరణంతో ఇంచార్జి ఎంపీపీగా నాగేశ్వర్ రెడ్డి కొనసాగుతుండగా ఇటీవల ప్రభుత్వం ఎంపీపీ ఎన్నికకు నోటిఫికేషన్ జారీ చేసింది. ఇందులో భాగంగానే బుధవారం ఎన్నికల అధికారి ప్రసాద్ రావు ఆధ్వర్యంలో అధ్యక్షుడు ఎన్నికకు ఎంపీటీసీలు హాజరయ్యారు. ఇందులో భాగంగా 14 మంది టిఆర్ఎస్ ఎంపీటీసీలు ఒ